## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 20 బుధవారం, ఏప్రిల్ 24, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8




## కవితను అరెస్ట్ చేయబోమని చెప్పలేదు

### కవిత బెయిల్ పిటిషన్‌పై ఈడీ సుదీర్ఘ వాదనలు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ బుధవారానికి వాయిదా పడింది. బెయిల్ పిటిషన్‌పై వాదనలు తిరిగి రేపు కొనసాగనున్నాయి. కవితకు బెయిల్ ఇవ్వవద్దంటూ ఈడీ మంగళవారం గంటన్నరసేపు వాదనలు వినిపించింది. కవితను అరెస్ట్ చేయవద్దని సుప్రీంకోర్టు ఎప్పుడూ చెప్పలేదని కోర్టుకు ఈడీ తెలిపింది. ఎక్కడా కోర్టు ధిక్కారణకు పాల్పడలేదని వెల్లడించింది. అరెస్ట్ చేయబోమని తాము కోర్టుకు అండర్ టేకింగ్ కూడా ఇవ్వలేదని వెల్లడించింది. కేవలం పది రోజుల వరకు మాత్రమే సమన్లు ఇవ్వబోమని చెప్పామని తెలిపింది. ఈ అంశంపై కవిత కూడా తాను వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నట్లు కోర్టుకు ఈడీ వెల్లడించింది. అరెస్ట్ ప్రక్రియ అంతా చట్టబద్ధంగానే జరిగిందని, సెక్షన్ 19 ప్రకారం తమకు అరెస్ట్ చేసే అధికారం ఉందని పేర్కొంది. ఈ కుంభకోణంలో సౌత్ గ్రూప్ 100 కోట్ల రూపాయల లంచం ఇచ్చినట్లు తెలిపింది. కవిత ఆదేశాల మేరకు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాఘవలు రూ.25 కోట్లు ఇచ్చినట్లు పేర్కొంది. ఇందుకు సంబంధించి వారు వాంగ్మూలం కూడా ఇచ్చారని తెలిపింది. మద్యం పాలసీని సౌత్ గ్రూప్‌కు అనుకూలంగా మార్చినట్లు కోర్టుకు తెలిపింది. ఇండో స్పిరిట్ కంపెనీ ద్వారా లంచాల సొమ్ము కవిత తిరిగి రాబట్టుకున్నారని పేర్కొంది. ట్రాన్సిట్ రిమాండులో ఎలాంటి ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేసింది.

## జోగులాంబ అమ్మవారి సాక్షిగా మాట ఇస్తున్నా..: రేవంత్‌రెడ్డి

**అగస్ట్ 15వ తేదీలోపు రుణమాఫీ చేస్తామని హామీ**

**కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ఆపేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపణ**

**పాలమూరు ప్రజలందరం ఏకమై జిల్లాను అభివృద్ధి చేసుకుందామని పిలుపు**

తాను జోగులాంబ అమ్మవారి సాక్షిగా మాట ఇస్తున్నానని... పంద్రాగస్ట్ లోగా తాను రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. మంగళవారం నాగర్ కర్నూలులోని బిజినేపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ఆపేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పాలమూరు ప్రజలందరం ఏకమై జిల్లాను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని తాము తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. పాల మూరును బంగారం నేలగా మార్చుకునే అవకాశం మనకు వచ్చిందన్నారు. అగస్ట్ 15వ తేదీలోపు రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేస్తారా? అని అంటున్నారని... కానీ తప్పకుండా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. దేశానికే ఆదర్శవంతమైన నాయకులను పాలమూరు గడ్డ ఇచ్చిందన్నారు. డెబ్బై ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి అయ్యే అవకాశం పాలమూరు బిడ్డకు దక్కిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు గడ్డకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. గతంలో కరీంనగర్‌లో ఓటమి భయంతోనే కేసీఆర్ పాలమూరు నుంచి ఎంపీగా పోటీ చేశారని వ్యాఖ్యానించారు. పాలమూరు ప్రజలు కేసీఆర్?ను పార్లమెంటుకు పంపించారని... కానీ ఆయన మాత్రం అన్యాయమే చేశారని మండిపడ్డారు.

**ఆమె మీద అసూయ, కోపం ఎందుకు ఉంటాయి?: సీఎం రేవంత్**

నాగర్ కర్నూల్: లోక్‌సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్, బీజేపీ నేతలపై



సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కొడంగల్‌ను దొంగ దెబ్బ తీయాలని బీజేపీ, బీఆరెస్ నాయకులు కుట్ర చేస్తున్నారని.. ఈ కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. నారాయణ పేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణపై సీఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆనాడు మంత్రిగా ఉండి నారాయణపేట ఎత్తిపోతల రాకుండా అడ్డుకున్న డీకే అరుణ.. నేడు మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్నారని మండిపడ్డారు. తనను అవమానించానని డీకే అరుణ మాట్లాడుతున్నారని.. శత్రువు చేతిలో చుర కత్తిగా మారి పాలమూరు కడుపులో ఎందుకు పొడుస్తున్నవని మాత్రమే తాను ప్రశ్నించినట్లు పేర్కొన్నారు. నరేంద్రమోదీ చేతిలో కత్తిగా మారి పాలమూరు కడుపులో పొడవద్దని అన్నారు.



## మొదట కవితకు బెయిల్ ఎలా తెచ్చుకోవాలో బీఆర్ఎస్ ఆలోచిస్తే మంచిది: మంత్రి కోమటిరెడ్డి

బీఆర్ఎస్ నేతలు మొదట తమ పార్టీ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఎలా తెచ్చుకోవాలో ఆలోచిస్తే బాగుంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చురక అంటించారు. తనతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కేసీఆర్ చెబుతున్నారని... కానీ తాను పిలిస్తే 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తారన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ రెండు లేదా మూడు సీట్లు గెలుచుకోవచ్చునని జోస్యం చెప్పారు. మెదక్‌లో బీఆర్ఎస్ మూడో స్థానంలో నిలుస్తుందన్నారు. బీఆర్ఎస్ ఒక్క సీటూ గెలవదన్నారు. నల్గొండ జిల్లా సాగునీటి రంగానికి కేసీఆర్ తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. అలాంటప్పుడు ఆయన ఏ మొహం పెట్టుకొని నల్గొండలో బస్సు యాత్ర చేపడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ మోకాళ్ల యాత్ర చేసినా ఉమ్మడి నల్గొండలో డిపాజిట్ కూడా రాదన్నారు.



## మీ డ్రీమ్స్.. నా స్కీమ్స్: సీఎం వైఎస్ జగన్

### ప్రజలందరి కలలు మన సంక్షేమ పథకాలతో సాకారం

### విజయనగరం జిల్లా చెల్లూరు మేమంతా సిద్ధం సభలో సీఎం వైఎస్ జగన్

విజయనగరం: "డ్రీమ్స్ మీవి.. స్కీమ్స్ మీ బిడ్డ జగన్‌వి! ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం కలలను నెరవేరుస్తూ విప్లవాత్మక పథకాలు, వ్యవస్థలు తీసుకొచ్చాం. 58 నెలల పాలనలో మీ అందరి కలులను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి 175 అసెంబ్లీ స్థానాలు, 25 లోక్‌సభ స్థానాల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కాలి" అని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. మంగళవారం సాయంత్రం విజయనగరం జిల్లా చెల్లూరు వద్ద నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. 'చెల్లూరు సభ జనసముద్రాన్ని తలపిస్తోంది. ఒక్కసారిగా లక్షల మంది తాంద్ర పాపారాయుళ్లు శత్రుసైనాన్ని చిత్తుగా ఓడించేందుకు సిద్ధమైతే, ఆ యుద్ధం ఎలా ఉంటుందో పేదల వ్యతిరేకులకు రుచి చూపించడానికి నా ఉత్తరాంధ్ర, నా విజయునగురం సిద్ధం సిద్ధం అని అడుగులు వేస్తోంది. ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునేవి మాత్రమే కావు. ఇంటింటి భవిష్యత్తును, తమకు అందుతున్న పథకాలను, ఇంటికే వచ్చే పౌర సేములను, తమ పిల్లల భవిష్యత్తును రాబోయే ఐదేళ్లు కాపాడుకోవాల్సిన అవసరాన్ని ప్రజులంతా గుర్తించారు. వారికి అడ్డుతగులుతున్న ఆ పెత్తయిదార్లకు, ఆ కౌరవ సైన్యానికి, ఆ నారా సైన్యానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధం సిద్ధం అని అడుగులు వేస్తున్న ప్రజాసైన్యం ఈ రోజు నా కళ్ల ఎదుట కనిపిస్తోంది. చంద్రబాబుకు కాంగ్రెస్, బీజేపీ పరోక్షంగా, ప్రత్యక్షంగా మద్దతిస్తున్నాయి. ఇదే బాబుకు తోడుగా దత్తపుత్రుడున్నా, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 ఉన్నాయి. వాళ్లు చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు, మోసాలు, అబద్ధాలు కళ్ల ఎదుటే కనిపిస్తున్నాయి. ఒక్క జగన్ మీదకు ఇంతమంది ఏకమవుతున్నారు.

## ఈ ధమా బుస్సు నేత ఎక్కడికి పారిపోయినా పట్టుకొస్తా: చంద్రబాబు

### శ్రీకాకుళం జిల్లా

### ఆముదాలవలసలో ప్రజాగళం సభ

శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో నిర్వహించిన టీడీపీ ప్రజాగళం సభకు పార్టీ అధినేత చంద్రబాబు హాజరయ్యారు. ఈ సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజాగళం అని పిలుపునిస్తే జన సముద్రం ఆవిష్కృతమైందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు కదం తొక్కుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని సీతారాంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇక్కడున్న ధమా బుస్సు నేత పనైపోయిందని ఎద్దేవా చేశారు. అతని ఆటలు, వేషాలు, డ్రామాలు ఇక 19 రోజులేనని అన్నారు. "మనం కొట్టే దెబ్బకు ఈ ధమా బుస్సు ఎమ్మెల్యే ఒడిశాకు పారిపోతాడు. పారిపోయినా పట్టుకొస్తా. చేసిన పాపాలు, తప్పులు అతడ్ని వదిలిపెట్టవు, వెంటాడతాయి. ఇలాంటి వ్యక్తిని ప్రజాకోర్టులో శిక్షించాలా, వద్దా? ఇతడు చేసినవి ఒకటి కాదు, రెండు కాదు... ఇలాంటి వాడు స్పీకర్ పదవికి అర్హుడా? ఒక అసమర్థ స్పీకర్ ఆ ముఖ్యమంత్రి ఏం చెబితే అది చేశాడు. అతడొక సైకో... ఇతడు కూడా ఒక సైకోలా తయారయ్యాడు. అసెంబ్లీని అప్రదిష్ఠపాల్జేసిన దుర్మార్గుడు ఈ ధమా బుస్సు ఎమ్మెల్యే. నా రాజకీయ జీవితం వయసు 40 ఏళ్లు. 14 ఏళ్లు సీఎంగా, 15 ఏళ్లు విపక్ష నేతగా ఉన్నాను కానీ... ఇంత పనికిమాలిన దద్దమ్మను నా జీవితంలో చూడలేదు. గౌరవం లేని వ్యక్తి... పూర్తిగా అవినీతిపరుడు. ఈ తమ్మినేని ఆముదాలవలసను ఊడ్చేశాడా, లేదా? ఏ పని జరగాలన్నా బంగారు కానుకలు సమర్పిస్తేనే ఆయన ఇంట్లో దేవతలు కనికరిస్తాయి! నాగావళి, వంశధార నదుల్లో ఇసుక విశాఖపట్నం వెళుతోంది. ఈ ఇసుక దొంగ ఎవరు? బదిలీల్లో కూడా స్థాయిని బట్టి లక్ష నుంచి పది లక్షల వరకు రేట్లు ఫిక్స్ చేసి వ్యాపారం చేసే పరిస్థితికి వచ్చాడు. చెప్పేవన్నీ నీతులు... చేసే పనులన్నీ బూతులు... ఇంత దుర్మార్గమైన వ్యక్తిని నా జీవితంలో చూడలేదు. మళ్లీ చెబుతున్నా... నా దృష్టిలో పడిన వాడ్ని నేను అంత తేలిగ్గా వదిలిపెట్టను. ఇక, ఇక్కడ కూన రవికుమార్ ఉన్నారు... ఆముదాలవలస బుల్లెట్! ఇవాళ ప్రజా ఉత్సాహాన్ని చూస్తుంటే నాకే కళ్లు తిరుగుతున్నాయి! ఇక్కడికి 45



ఏళ్లుగా చాలాసార్లు వచ్చాను... ఎప్పుడూ చూడని స్పందన కనిపిస్తోంది. దీనికి కారణం ప్రభుత్వంపై వ్యతిరేకత... ఎప్పుడెప్పుడు కసిదీర్చుకోవాలని ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు బస్సులో సైకో వస్తున్నాడు. నేను అడుగుతున్నా... నీకు ధైర్యం ఉంటే బస్సు వదిలేసి ఆముదాలవలసకు రా. పబ్లిక్ మీటింగులో ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పి ఆ తర్వాత ఓటు అడుగు. బిర్యానీ పెట్టి, హాఫ్ బాటిల్ మందు ఇచ్చి, రూ.500 డబ్బులు ఇచ్చి మనుషులను తోలుకొస్తే ఓట్లేస్తారా?

ఉత్తరాంధ్రకు ఏం చేశాడో ఈ సైకో ముఖ్యమంత్రి జవాబు చెప్పాలి. ఒక్క ఎకరాకు నీళ్లు ఇచ్చాడా? తాగునీరు ఇచ్చాడా? మహేంద్ర తనయ ఆఫ్ షోర్ ప్రాజెక్టుకు నేను రూ.553 కోట్లు ఇస్తే, జగన్ ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడంతో, ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. నేను అధికారంలో ఉంటే వంశధార-నాగావళి అనుసంధానం జరిగేది. అది జరిగి ఉంటే ఆముదాలవలస బాగుపడేది... నా కల అది. కానీ దుర్మార్గుడు అది కూడా నిలిపివేశాడు. నేను ఆ రోజు ఉత్తరాంధ్రకు రూ.2 వేల కోట్లు ఖర్చు పెట్టాను. జగన్... నువ్వు ఇక్కడికి వస్తున్నావు కదా... ఎంత ఖర్చు పెట్టావో చెప్పగలవా? ఉత్తరాంధ్రకు పొడిచానన్నావు... ఎంత ఖర్చు చేశావో చెప్పే ధైర్యం ఉందా? ఒక రోడ్డు వేశావా, ఒక పరిశ్రమ వచ్చిందా, ఒక కాలేజీ పెట్టావా?...



## హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఏడుపాయలు ఆంజనేయస్వామి కి సింధూర అభిషేకాలు

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 23, (పాపన్నపేట) మెదక్ జిల్లాపాపన్నపేట మండలపరిదిలో హనుమాన్ జయంతి సందర్భంగా ఏడుపాయల మంజీరా తీరంలోని ఆంజనేయ స్వామికి అర్చకులు పార్థివ శర్మ సింధూర పూజలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు అదేవిధంగా తమలపాకులు సుగంధ పరిమళ పూలదండలు సమర్పించి మంగళ హారతి నీరాజనం నైవేద్యం నివేదన చేశారు అనంతరం మంజీరాతీరంలోని ఆంజనేయ స్వామికి భక్తులుదర్శించుకున్నారు



## నేడు ఇంటర్ ఫలితాలు? విద్యార్థులు అభద్రతకు గురికావవొద్దు , డీఎంహెచ్వో శ్రీరామ్

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 23, పాపన్నపేట ఇంటర్ పరీక్ష ఫలితాలు వెలువడుతున నేపథ్యంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికా వద్దని డీఎంహెచ్వో శ్రీరామ్ సూచించారు పరీక్షల్లో ఫెయిల్ అయితే అభద్రతకు గురికా వద్దన్నారు పట్టుదలతో చదివి సప్లమెంటరీ లో పాస్ కావాలన్నారు అంతేతప్ప విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనైతే వైద్యుల సలహాలు పొందవచ్చు అన్నారు

## మెదక్ జిల్లాతో వెంకటరామిరెడ్డికి ఏసంబంధం?

### ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్



జనసముద్రం న్యూస్, ఏప్రిల్23(పాపన్నపేట ) మెదక్ నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఎవరు? ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్ ప్రశ్నించారు ఆయన స్వగృహంలో మాట్లాడుతూ కలెక్టర్గా ఉన్నటువంటి వ్యక్తిమాజీ సీఎం కాళ్లు మొక్కి ఎమ్మెల్సీ పదవి తెచ్చుకున్న వ్యక్తివెంకటరామిరెడ్డిఅని శ్రీనివాస్ విమర్శించారు



## పాటల రూపంలో ఓటు పై అవగాహన

జనసముద్రంన్యూస్,ఏప్రిల్ 23,(పాపన్నపేట) మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రమైన పలు గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో సోమవారం ఓటు హక్కు పై అవగాహన కల్పించారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు





## పాపన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23,(పాపన్నపేట )పాపన్నపేట లో మంగళవారం నాడు యాసంగి వరి ధాన్యం కోనుగులు కేంద్రం ప్రారంభించారు అనంతరం రైతులు మాట్లాడుతూ దళారుల చేతిలో మోసపోమని ప్రభుత్వం నిర్ణయించిన ధరకే వరి ధాన్యాన్ని అమ్ముకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాల వల్ల.తడిసిన ధాన్యమును యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్



ఎల్కతుర్తి ఏప్రిల్ 23 జనసముద్రం న్యూస్ఇటీవల రాష్ట్రంలో జిల్లాలో అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బంది గురి అవుతున్నారు. ఐకెపి కేంద్రాల్లో వరి ధాన్యము ను వెంటనే యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులకు ఉపయోగపడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి మాట్లాడుతూ.... రబీ సీజన్లో వేసిన వరి మొక్కజొన్న తదితర పంటలకు నీరు అందక అక్కడక్కడ చేతికి వచ్చిన పంటలు ఎండిపోవడం జరిగింది.. అట్టి పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిక్షపతి డిమాండ్ చేశారు ఎన్డీఏ ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి కేంద్రంలో అధికారం ఉంది.. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు నిరుద్యోగులకు అందిస్తామని.. విదేశాల్లో నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పౌరునికి 15 లక్షల రూపాయలు అందిస్తామని.. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని... వ్యవసాయకూలి. ల ను ఆదుకుంటామని చెప్పి ఉన్న ఉద్యోగాలను ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను నిర్వీర్యం చేసి ప్రైవేటు పెట్టుబడుదారులకు... ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెట్టి లక్షల కోట్ల రూపాయలు రాయితీల పేరు మీద కేంద్రం కార్పొరేటర్ రంగాన్ని కి పెద్దపీట వేస్తూ ప్రజల సంక్షేమాన్ని మరిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారులకు వచ్చిన నుండి దళితులపైన ఆదివాసుల పైన ముస్లిం మైనార్టీల పైన క్రిస్టియన్స్ పైన హత్యలకు జరిన కూడా స్పందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజాస్వామ్యం రక్షించడంలో పూర్తిగా విఫలం చెందిందని.ప్రపంచంలో భారత రాజ్యాంగం పెద్దది ఆయన ఈ దేశంలో రాజ్యాంగం మీద అనేక దాడులు జరుగుతున్నా కూడా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ ఉంది పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం రక్షించడం కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడు కోసం ప్రజలకు ఉపయోగపడే విధంగా విద్యా వైద్యం అందించిన కోసం ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ ప్రజలను కోరుతుంది ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు.. నాయకులు నిమ్మల మనోహర్.. తండముండయ్య గడ్డం. రాజనర్సు... మర్రి విజయ్ అంబాల స్వామి తదితరులు పాల్గొన్నారు

## అధికారులు పోలీసులు సమన్వయంతో పని చేయాలి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు



తుంగతుర్తి సూర్యాపేట జిల్లా ఏప్రిల్ 23 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో పత్రిక విలేకరుల సమావేశంలో తహసిల్దార్ ఆధ్వర్యంలో జరిగిన తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ సమీక్ష సమావేశం జరిగిందిపార్లమెంట్ ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులు అధికారులు పోలీసులు సమన్వయం తో పని చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు సూచించారు. మంగళవారం నాడు మండల కేంద్రంలోని నియోజకవర్గ సెక్టార్ అధికారుల కు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను పునరావృతం కాకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు. విలేజ్ పోలీస్ వాలంటరీ వ్యవస్థను తీసుకురానున్నా ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో...... జాయింట్ కలెక్టర్ లత, ఎస్పీ రాహుల్ హెగ్డే, డీఎస్పీ జి రవికుమార్, తహసిల్దార్ యాదగిరి రెడ్డి, సెక్టోరియల్ అధికారులు వివిధ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించిన గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23 గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ లో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ పాల్గొన్నారు కార్యక్రమాన్ని ఉద్దేశించి తల్లిదండ్రుల పట్ల ప్రేమానురాగాలు ఉండాలని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని మాట్లాడారు అలాగే భారతదేశ సాంప్రదాయంలో భాగంగా ప్రత్యక్ష దైవమైన తల్లిదండ్రుల కాళ్లు కడగడం వారి నుంచి ఆశీర్వాదం పొందడం అనేది ఒక గొప్ప ప్రక్రియ అలాంటి విలువలను కొనసాగించడం తద్వారా సత్ప్రవర్తన నెలకొల్పే విధంగా నిర్వహించడం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఉంది ఎంతో సంతోషకరంగా ఉందనీ తెలియజేశారు అలాగే గీతాంజలి గ్రూప్స్ చైర్మన్ అయిన వేముల సుబ్బారావు , గీతాంజలి స్కూల్ డైరెక్టర్స్ ప్రతాప్ కిరణ్ కుమార్ ,దేవేందర్ అలాగే గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ కె. రామకృష్ణ రావు పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొని పిల్లలను ఆశీర్వదించారు పాద పూజ చేయించి నేటి తరంలో కుటుంబ విలువలను ప్రతిబింబించేటట్టు వారి మనసుల్లో ప్రేమలను నెలకలపడం ద్వారా పిల్లల ఆలోచనలు మారుతాయని తల్లిదండ్రులు చెప్పారు ఇంతటి మంచి కార్యక్రమం చేపట్టిన పాఠశాల యాజమాన్యాన్ని అభి నందించారు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## సమాజహితానికి పాల్పడేవారికి దైవానుగ్రహం సిద్ధిస్తుంది

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



జనసముద్రం. ప్రతినిధి పి శ్రీనివాస్.స్వార్థ చింతన వీడి పరుల హితాన్ని కాంక్షించేవారికి ఎల్లప్పుడు దైవానుగ్రహం వుంటుందని. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు సమాజంలో శాంతి, .సామరస్యాలు వెల్లివిరిసేందుకు ప్రతిఒక్కరు దైవ చింతన, ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలని. ఆయన కోరారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం.ఆమనగల్లు పట్టణంలోని అంగడిబజార్ .హనుమాన్ దేవాలయాన్ని నాగర్ కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్., స్థానిక నాయకులతో కలిసి .ఎమ్మెల్యే కసిరెడ్డి సందర్శించారు.. ఈ సందర్భంగా .నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ప్రజలందరి ఆధరణ చేకూరి భారీ.మెజార్టీతో ఘనవిజయం సాధించేలా చూడాలని కోరుతూ ఆంజనేయస్వామికి వారు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, జడ్పి వైస్ చైర్మన్ లను స్థానిక నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. ఆమనగల్లు మండల పరిషత్ అధ్యక్షులు అనిత విజయ్. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మానయ్య. మండల అధ్యక్షులు జగన్. కృష్ణా నాయక్. ఫిరోజ్. ఖాదర్ కరీం. రఫీ. కొండల్. శీను నాయక్. నరేష్. బాబ. విజయ్ రాథోడ్. తదితరులు పాల్గొన్నారు

## చేనేతల కష్టాలు వింటే గుండె బరువెక్కుతుంది

### రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టండి

### చేనేతల వస్త్రాలు ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ ఏప్రిల్ 23:చేనేతల పరిస్థితి చూస్తే మనసు చెల్లించిపోతుందని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే వాడి కౌశిక్ రెడ్డి అన్నారు అన్నారు. మంగళవారం జమ్మికుంట లోని చేనేత సొసైటీ పర్యవేక్షణలో భాగంగా ఆయన మాట్లాడారు. జమ్మికుంట లోని చేనేత సంబంధించి సొసైటీ పర్యవేక్షణకు వస్తే సుమారు 80 లక్షల స్టాక్ మిగిలి ఉందని దీంతోపాటు హుజరాబాద్ నియోజకవర్గం లో అన్ని సొసైటీలను కలుపుకొని సుమారు 6 కోట్ల స్టాకు కొనుగోలు చేయకుండా మిగిలి ఉందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 15 కోట్ల వరకు స్టాక్ ఉందని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జిల్లాలోని చేనేతల వస్త్రాలు మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేనేత కార్మికులకు అండగా ఉండి వారి ఉత్పత్తి చేసిన స్టాక్ మొత్తం కొనుగోలు చేసి వారి జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. చేనేత కార్మికులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబానికి ఐదు లక్షల బీమా కూడా కేసీఆర్ పాలనలో ఇచ్చారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో చేనేత కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చేనేత కార్మికులను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. చేనేత కు సంబంధించిన మంత్రికి కూడా కనీసానికి వారి బాధల పట్ల అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి వారికి ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. చేనేతలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో జిల్లాలోని చేనేతలంతా కర్రు కాల్చి వాతపెట్టాలని అన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికులు తయారుచేసిన వస్తువులని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయాలని లేనియెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు తోపాటు కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం- ప్రత్యేక శిబిరం ప్రారంభం

జన సముద్రం న్యూస్. అశ్వారావుపేట:అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జే. హేమంత్ కుమార్ ఎన్ ఎస్ ఎస్ పతాక ఆవిష్కరణతో ప్రారంభించారు. అనంతర జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ జాతీయ సేవా పథకంలో విద్యార్థులందరూ చక్కగా పాల్గొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి అన్నారు. వ్యవసాయ విద్యార్థులందరూ గ్రామంలో ఉండేటువంటి సమస్యలు, వాటి పరిష్కారానికి అవలంబించవలసినటువంటి శాస్త్రీయ పద్ధతులపై తగిన అవగాహన కలిగి ఉండాలి అన్నారు. విద్యార్థులు రైతులతో గ్రామ ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు చేపట్టాలి అన్నారు. అనంతరం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె ,హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమంఈరోజు నుండి 29 వరకు 7 రోజులపాటు నారాయణపురం గ్రామంలో జరుగుతుంది అన్నారు. విద్యార్థులు గ్రామంలోని రోడ్లు, కార్యాలయాలను శుభ్రపరచడం, మొక్కలు నాటటం, వైద్య శిబిరం, పశు వైద్య శిబిరం, భూసార పరీక్షలు, పంటల సాగులో ఉత్తమమైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు వంటి వివిధ కార్యక్రమాలను చేపడతారు అన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి గ్రామ ప్రజలకు తమ వంతు సేవ చేయాలి అన్నారు.అనంతరం రవి హైబ్రిడ్ సీడ్స్, కార్య నిర్వహణ అధ్యక్షులు ఎం, రవి మాట్లాడుతూ విద్యార్థి దశనుంటే ప్రతి ఒక్కరు సామాజిక సేవను అలవాటు చేసుకోవాలి అన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధిలో వ్యవసాయ విద్యార్థుల పాత్ర ఎనలేనిది, వ్యవసాయ విద్యార్థులు ఉత్తమమైనటువంటి శాస్త్రవేత్తలుగా,




వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా ఎదిగి దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలి అన్నారు.అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు అఫ్జల్ బేగం మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలోని నూతన సాంకేతిక పద్ధతులు, అధునాతన సాగు పద్ధతులపై ఎగ్జిబిషన్లు నిర్వహించవలసిందిగా విద్యార్థులను కోరారు.కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ కే. గోపాలకృష్ణమూర్తి, డా. ఎం రాంప్రసాద్, డా. ఎస్. మధుసూదన్ రెడ్డి, డా .పి. రెడ్డి ప్రియ, డా. ఆర్. రమేష్ లతోపాటు వ్యవసాయ అధికారులు సాయి నారాయణ, చంద్రశేఖర్, నవీన్, వ్యవసాయ విస్తరణ అధికారి సైరా బాను, రైతు సోదరులు, వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలను సాచించేది నరేంద్ర మోడీ

## తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేది బండి సంజయ్

జన సముద్రం న్యూస్ కరీంనగర్ ఏప్రిల్ 23:బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేంద్ర గౌడ్ మాట్లాడుతూ.హుస్నాబాద్ హుజురాబాద్ ఓబీసీ సామాజిక సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో ఒక మంచి పేరు తెచ్చిన వ్యక్తి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని, వారి ఆశయాలతో ముందుకు నడుస్తూ తెలంగాణలో బిజెపిని ముందుకు నడిపిన వ్యక్తి శ్రీ బండి సంజయ్ కుమార్ అని వ్యక్తి మన కరీంనగర్ పార్లమెంట్ నుండి రెండోసారి పోటీ చేయడం మన అదృష్టమని నాయకుడికి ఓటు వేసి బలపరిస్తే మన తెలంగాణ రాష్ట్రం తో పాటు ప్రపంచ దేశాల్లో పెరుగుతుందని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మన కరీంనగర్ పార్లమెంట్ లోనే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన శిక్షణ తరగతులు ప్రారంభమై పేద ప్రజలకు ఉపాధి కల్పిస్తూ ఉన్నారని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందం దివాకర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అగ్రవర్ణాల అభ్యర్థులకు దీటుగా బీసీ అభ్యర్థి అయిన బండి సంజయ్ కుమార్ గారిని రెండోసారి ఎంపీగా గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో తుళ్ళ వీరేందర్ గౌడ్, నందం దివాకర్, గంగడి కృష్ణారెడ్డి, భోగ విజయభాస్కర్, భాషాపతుల సుధారాణి, ఆకుల రాజేందర్, దూలం కళ్యాణ్ గౌడ్, బొమ్మగాని సతీష్ గౌడ్,



అమరిశెట్టి రాజు, రావుల వేణు, ఇంగ్లీష్ ప్రభాకర్, దుబాల శ్రీనివాస్, నరసింహ రాజు, పుప్పాల రఘు, బింగి కరుణాకర్, జంపాల సంతోష్, కైలాసకోటి గణేష్, బూరుగుపల్లి రాము, దొంతరవీల రమేష్ యాదవ్, గంట సంపత్ కుమార్ మరియు అనేక మంది బీసీ నాయకులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి టి పి టి ఎఫ్ ఘన సన్మానం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 23ప్రాథమిక పాఠశాల జంగిలిగొండలో ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ గా పనిచేసి పదవి విరమణ పొందిన కొత్త వెంకట రెడ్డి దంపతులను తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. టి పి టి ఎఫ్ మహబూబాబాద్ మండల అధ్యక్షులు రాచకొండ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం మాట్లాడుతూ కొత్త వెంకటరెడ్డి ఉపాధ్యాయునిగా 35 సంవత్సరాలకు పైగా వివిధ పాఠశాలల్లో పనిచేసి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ లో జిల్లా కౌన్సిలర్ గా, ఇతర హోదాలో పనిచేసి సంఘ బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టే అనేక కార్యక్రమాలకు ఆర్థికంగా సహకారం అందించారని పేర్కొన్నారు. ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా టి పి టి ఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శినికి రూ.5000 విరాళం అందజేసి పత్రిక నిర్వాహనకు తమ వంతు సహకారం అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డికి మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఉపాధ్యాయ దర్శిని ప్రతులను అందజేయడం జరిగిందని అన్నారు. ఇకముందు కూడా టి పి టి ఎఫ్ కు వెంక రెడ్డి సార్ సహకారం అందించాలని కోరారు ఈ



కార్యక్రమంలో జిల్లా నాయకులు బలాస్టి రమేష్, సోమ విష్ణువర్ధన్, చీకటి ఉపేందర్, ఏ సువర్ణ, సీనియర్ నాయకులు బందెల రాజు మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, దారావత్ మోహన్, కోడూరు శ్రీనివాస్, కోడెం శ్రీనివాస్, కే వెంకటేశ్వర్లు, గోనే కార్తీక్,చెన్నూరి శ్రీనివాస్,చిందం శ్రీనివాస్, బి శంకర్,డి నరేష్,బి ప్రకాష్ పాల్గొన్నారు.



## ఏడుపాయల్లో ఘనంగా అమ్మవారి పల్లకి సేవ

జనసముద్రంన్యూస్,ఏప్రిల్ 23, (పాపన్నపేట) పాపన్నపేట మండల పరిధిలోని శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం నందు పౌర్ణమి పురస్కరించుకొని మంగళవారం పల్లకి సేవనిర్వహించారు ఆలయ ఈవో మోహన్ రెడ్డి పూజారుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పల్లకిలో ఉత్సవ విగ్రహాన్ని ఆలయ పరిసరాల్లో ఊరేగించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, సూర్య శ్రీనివాస్, పూజారులు రావికోటి శంకర్ శర్మ, రాజేష్ శర్మ, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు.




## సమస్యాత్మక పోలింగ్ బూత్ లను సందర్శించిన హుజురాబాద్ ఏసిపి CH శ్రీనివాస్ జి.గారు

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ ఏప్రిల్ 23:రానున్న పార్లమెంట్ ఎలక్షన్స్ దృష్ట్యా గౌరవ హుజురాబాద్ శ్రీనివాస్ జి గారు మరియు జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ కిషోర్ గారు మరియు ఇల్లంతకుంట రాజ్ కుమార్ గారూ ఇల్లంతకుంట మండలంలోని సమస్యత్మక పోలింగ్ బూత్ లు ఆయిన మల్యాల, సిరిసేడ్ , ఇల్లందకుంట గ్రామాలను మరియు సిరిసేడ్ చెక్పోస్ట్ ను సందర్శించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.



## గట్ల మల్లేపల్లి గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు వేడుకలు

జన సముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 23నాంపల్లి మండల పరిధిలోని గట్ల మల్లేపల్లి గ్రామంలో వీర హనుమన్ జయంతి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం చేసి పూలమాలతో భక్తిని చాటారు.అనంతరం డి.జె భక్తి పాటలతో గ్రామ పురవిధులలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం దాచేపల్లి నర్సింహా మల్లేపల్లి వెంకటరెడ్డి, నాంపల్లి సతీష్,సుధాకర్ రెడ్డి,పల్లె సాయిలు హిందూవాహిని సభ్యులు శంకర్ ,పరమేష్ యాదగిరి రెడ్డి,చిన్న చారి,కొండల్,అంజి,అరవింద్,కిరణ్ శివ, గణేష్,హరి,శ్రావణ్ రెడ్డి,అనిల్ క్రిష్ణ యువకులు భక్తులు తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు



## శ్రీరామనవమి సీతారాముల కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా చైత్ర పౌర్ణమి జయవారం పవిత్ర గోదావరి నదిలో స్వామివారి చక్రస్నాన మహోత్సవం

జన సముద్రం ఏప్రిల్ 23 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.శ్రీ క్రోధి నామ సంవత్సర చైత్ర శుద్ధ శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం రామాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఏప్రిల్ 23వ తేదీ ఈరోజు పవిత్ర గోదావరి నదిలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిచక్రస్నాన మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలు దేవాలయ అర్చకులు వేద పండితులు దేవస్థానం ఆచార్యులు చక్రస్నాన మహోత్సవంలో పాల్గొని పుణ్య నది స్నానాలు చేశారు.మేళ తాళాలు, భాజా భజంత్రీలతో రామాలయం నుండి ఊరేగింపుగా గోదావరి నది వద్దకు చేరుకొని, గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఉన్న పునర్వసు మండపంలో గోదావరి నది జలాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం చక్రస్నా నోత్సవం నిర్వహించారు.అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతారామ్ శ్రీరామరక్ష సర్వ జగద్రక్ష అంటూ స్వామివారిని భక్తితో ప్రార్థించారు. సర్వేజనా సుఖినోభవంతు. శుభం భూయాత్



## బస్ షెల్టర్ ఏర్పాటు చేయండి మహాప్రభో

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఏప్రిల్ 23, మధిర స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి చుట్టు పక్కల ఉన్న గ్రామాలకు ప్రజలు నిత్యం ప్రయాణాలు చేస్తూ ఉంటారు. అంతేకాకుండా ఇక్కడ నుండి విజయవాడ, నందిగామకి చాలా మంది ప్రయాణికులు బస్సులలో వివిధ అవసరాల కోసం వెళ్తూ ఉంటారు. కానీ ప్రయాణికులు నిల్చోడానికి కూడా ఇక్కడ సదుపాయం లేక రోడ్డుమీదనే ఉండాల్సిన పరిస్థితి. అసలే ఎండాకాలం కనీసం నీడ కూడా లేకుండా రోడ్డు మీదే నిల్చొని బస్సు కోసం చూడాల్సిన పరిస్థితి అందులో రోడ్డు టర్నింగ్ ఉండడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. కొన్ని సవత్సరాల క్రితం ఇక్కడ బస్ షెల్టర్ ఉండేది రోడ్డు వెడల్పు పనుల నిమిత్తం ఉన్న బస్ షెల్టర్ ని కూల్చివేశారు కానీ ఈరోజు వరకు నూతన బస్ షెల్టర్ ని నిర్మించలేదు. బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా బస్ షెల్టర్ నిర్మించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుకుంటున్నారు.



## పార్థివ దేహాన్ని సందర్శించిన జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి

భువనగిరి టౌన్ లో భువనగిరి బిఆర్ఎస్ పట్టణ నాయకులు ఎన్నబోయిన జహంగీర్ తల్లి పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఎండీ ముస్తక్,బిఆర్ఎస్ నాయకులు డొప్ప వెంకటేష్,యాట కుమార్,బచ్చు వెంకటేష్,కొలుపుల నాగరాజు,జహంగీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా చెరువు కట్ట శివాలయం మరియు ఒకటో వార్డు కోమటివాడ హనుమాన్ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ గోలి పింగళి రెడ్డి ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్, నాయకులు పంజాల సత్తయ్య గౌడ్ సోమ గోపాల్,నారగోని మహేష్, ఉప్పలంచి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన ఏడిఈ అనిత మాత్రు

దామరచర్ల మండలం.ఏప్రిల్ 23.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని కొండ్రపోల్ గ్రామానికి చెందిన రమావత్ శ్రీను,నీల దంపతుల కుమార్తె అనూష పెళ్లి సందర్భంగా పెళ్లి కానుకగా ఏడిఈ అనిత మాత్రు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని లావూరి శ్రీను చేతులమీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో పెద్దలు మరియు బంజారా నాయకులు ఉన్నారు.



## మడుపల్లి బస్తీ ధావాఖానలో వైద్యుడిని కొనసాగించాలి, మెడికల్ ఆఫీసర్ కు సిపిఐ వినతి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఏప్రిల్ 23, అనునిత్యం వందలాదిమంది ప్రజలకు ఉపయోగపడే మడుపల్లి బస్తీ దావఖాన లో ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్యుడిని కొనసాగించాలని సిపిఐ మధిర మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు విన్నవించారు. మంగళవారం ఓపి చూడటానికి వచ్చిన ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్ పృధ్వి నాయక్ ను సిపిఐ బృందం బస్తీ దావఖానలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ దాదాపు ఏడుంది వేల జనాభా ఉన్న కారణంగా ప్రభుత్వం మడుపల్లి గ్రామానికి బస్తీ దావకాన అని మంజూరు చేసిందన్నారు. గతంలో వైద్యులు ఉన్న సమయంలో వైద్య సేవలను ప్రజల వినియోగించుకున్నారనీ కానీ ప్రస్తుతం వైద్యులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన గుర్తు చేశారు. సిపిఐ గా వైద్యాధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ ఉన్న కారణంగా పోరాటం చేయడం లేదని లోక్ సభ ఎన్నికలు అయిపోయిన మరుసటి రోజునే సిపిఐ ఆధ్వర్యంలో వైద్యుల కోసం పెద్ద పోరాటం చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.




## మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకుందాం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 23 నేటి యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడుకుందామని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అధికారులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం జరిగే అనర్థాలపై రూపోందిన వాల్ పోస్టర్‌ను జిల్లా ఎస్పీ మహబూబాబాద్ జిల్లా టౌన్ పోలీస్ స్టేషన్లో అధికారులతో కల్సి అవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే రీతి రూపోందించిన ఈ వాల్‌పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపోందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. తద్వారా వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని. గంజాయి నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని. అధే విధంగా మత్తు పదార్థాల కట్టడి కోసం పోలీస్ అధికారులు మరింత శ్రమించించాల్సిన వుందని. గంజాయి రహిత జిల్లా మనందరి లక్ష్యమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ జోగుల టాస్క్ ఫోర్స్ డిఎస్పీ గంద్రతి మోహన్, సైబర్ క్రైమ్ డిఎస్పీ, పిసి ఆర్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మరిపెడ సీఐ హతిరం నాయక్, తొర్రుర్ సీఐ సంజీవ అధికారులు పాల్గొన్నారు

## భువనగిరిలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి అభిషేక పూజలు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం సందర్భంగా శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రత్యేకంగా ఆవుపాలతో అభిషేకించి పువ్వులతో అలంకరించి,అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.







## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్యరావు

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జనసముద్రం :- ప్రతినిధి కథనం.24 ఏప్రిల్. సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం పరిధిలో కంబాలపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ పాటిల్ కుమార్తె ఆదిత్ర పాటిల్, మొదటి జన్మదిన వేడుక సందర్భంగా ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జహీరాబాద్ శాసనసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు, ఆయన పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, మాజీ మండల అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్ పాటిల్, సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు ఉపసర్పంచ్లు, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి నామినేషన్ వేసిన డా.పోతుల నాగరాజు

జనసముద్రం న్యూస్, రాప్తాడు మండలం ,ఏప్రిల్ 23: రాష్ట్రంలో మే 13 న జరిగే అసెంబ్లీ ఎన్నికల కు సంబంధించి రాప్తాడు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి డా.పోతుల నాగరాజు , రాజ్యాంగ పరిరక్షణ సమితి ( ఆర్ పి ఎస్ ) వ్యవస్థాపకులు. ఈరోజు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందచేయడం జరిగింది. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని ఓటర్లు ఈ ఎన్నికల్లో చదువుకున్న విద్యావంతులను అసెంబ్లీకి పంపే బాధ్యత తీసుకోవాలని, లేక పోతే రెండు కుటుంబాల ఆధిపత్య పోరులో నియోజకవర్గంలోని ప్రజలు నష్టపోయిన విషయం గత 10 సంవత్సరాలుగా జరుగుతుంది. ఈ ఎన్నికలలో ఇద్దరిని ఓడించి ఇట్టికి పరిమితం చేయాలని ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఎన్నికలు మోసగాళ్ళు నమ్మక ద్రోహులు ఒక వైపు వీరి మోసాలకు వంచన కు గురి అయిన వారు ఒక వైపు పోటీలో ఉన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికలలో ఫాక్షన్ కుటుంబాల మధ్య జరిగిన ఎన్నికలు కావడంతో నియోజకవర్గంలో ని ప్రజల ను కులాల వారిగా విభజన చేసి వారి మధ్య గర్షణ సృష్టించి వాళ్ళ పబ్బం గడుపుకున్నారు. రాష్ట్రంలో ను ,నియోజకవర్గంలో ను రెండు కుటుంబాల దోపిడీ తప్పా ఎక్కడ ప్రజల సంక్షేమం లేదు,రాష్ట్ర అభివృద్ధి లేదు కానీ లేదు, ఎన్నికల లో గెలవక ముందు అప్పుల్లో ఉన్న కుటుంబాలు ఎమ్మెల్యే లు గా గెలిచిన తరువాత వందల కోట్ల ఆస్తులను ఎలా కూడా బెట్టుకొన్నారు ప్రజల కు సమాధానం చెప్పాలి. అదే విధంగా రాప్తాడు నియోజకవర్గంలో ని అన్ని వర్గాలకు ఈ ఇద్దరు అన్యాయం చేసారు. కేవలము కుటుంబ పాలన చేస్తున్నారు, దోపిడీ విచ్చలవిడిగా చేస్తున్నారు ఇలాంటి వారికి ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఓటర్ల కు విజ్ఞప్తి చేస్తూ, దోపిడీ



ముఠాలకు చదువు కొన్న విద్యావంతులకు జరిగే ఈ ఎన్నికల్లో ఓటర్లు ఎవరి వైపు ఉండాలి అనే సమయం వచ్చింది మే 13 న మీ నిర్ణయం రాప్తాడు భవిష్యత్ ను నిర్వహించే విదంగా ఉండాలి అని విజ్ఞప్తి.

# జీవితం జీవించడానికే ఆత్మహత్యలు వద్దు జీవితం ముద్దు చదువే జీవితం కాదు జీవితంలో ఒక భాగం మాత్రమే

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 23 జీవితాన్ని నిలబెట్టేది చదువు, కూలదోసేది కాదు ఇంటర్ పరీక్ష ఫలితాలు దృష్ట్యా ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దు ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఇంటర్ పరీక్ష ఫలితాలు విడుదల వెలువడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఏ విద్యార్థి పరీక్షా ఫలితాలు తారుమారైనా కూడా తాత్కాలికమైన ఫలితాలు గురించి శాశ్వత జీవితానికి దూరం కావద్దని, పరీక్ష ఫలితాలు జీవితం కాదని జీవితంలో భాగం మాత్రమేనని, మీ తొందరపాటు నిర్ణయాలతో తల్లిదండ్రులకు ఆత్మఘోషను బహుమతిగా ఇవ్వొద్దని ఆత్మహత్య నివారణ కమిటీ చైర్మన్, సైకాలజిస్ట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం నాడు ఇంటర్ పరీక్షలు వెలవడనున్న సందర్భాన్ని పురస్కరించుకొని లక్షలాదిమంది విద్యార్థులు, రెండు తెలుగు రాష్ట్రాల నుండి పరీక్ష ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారని తల్లిదండ్రుల అత్యాశ, పక్కవారిని చూసి కంపారిజన్ చేయడం వంటి కారణాలతో తమకు తాము తక్కువగా వూహించుకొని, ఆత్మ న్యూనతతో, అనుకున్న ఫలితాలు సాధించని క్రమంలో తాత్కాలిక ఆవేశానికి లోనై ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందని, తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా పిల్లలను గమనిస్తూ ఉండాలని కోరారు. మనిషి జీవితం అనేది అనుకోకుండా దొరికిన అద్భుతమైన వరమని పూర్తి జీవితాన్ని కష్టసుఖాలకైన ఓర్చుకొని ఆస్వాదించలేనివాడు మనిషిగా పుట్టడం వ్యర్థమని, మరణం జీవితం కాదని స్వేచ్ఛగా పూర్తి జీవితాన్ని గడిపే అవకాశం హక్కు ఉందని దీన్నే ప్రకృతి ధర్మం అంటారని, హై స్కూలు లెవెల్ లోఇంగ్లీషులో సబ్జెక్టులో ఫెయిల్ అయిన ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ జీవిత చరిత్రను ఏదైతే ఇంగ్లీష్ సబ్జెక్టులో ఫెయిల్ అయినాడు అదే సబ్జెక్టులో ఒక పాటంగా రావడం ప్రతి విద్యార్థి గుర్తుకు తెచ్చుకోవాలని కోరారు. కరెంటు బల్బును కనిపెట్టిన థామస్ అల్వా ఎడిసన్ అనేక వేలసార్లు ప్రయత్నించి ఓడిపోయాడని పట్టు వదలను విక్రమార్కునిగా కడకు విజయం సాధించిన సందర్భంలో తనను ఇంటర్వ్యూ చేసిన పత్రికా ప్రతినిధితో అన్న మాటలు"ఇన్నిసార్లు నేను ఎన్ని రకాలుగా బల్బు వెలగదో కనుక్కున్నానని" చెప్పడం గుర్తుంచుకోవాలని, అమెరికన్



ప్రెసిడెంట్ అబ్రహం లింకన్ తాను అమెరికా ప్రెసిడెంట్ కాక మునుపు ఆ దేశంలోని అతి క్రింది స్థాయి పదవి నుండి అత్యున్నత స్థాయి ప్రెసిడెంట్ పదవి వరకు అన్ని స్థాయిలలో ఎన్నో వందలసార్లు పోటీచేసి ఏ ఒక్క పదవిలో గెలుపొందలేదని కానీ పట్టు వదలని విక్రమార్కునిగా కడవరకు పోరాడి గెలిచి తీరాడని ప్రతి మనిషి జీవితంలో పడి లేచిన కెరటం ఆదర్శం కావాలని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్యల నిరోధానికై అవిరళకృషి చేస్తూ... ఇప్పటివరకు 28 మంది నిండు ప్రాణాలను ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ద్వారా కాపాడి నామని డాక్టర్ అశోక్ తెలిపారు. జీవితాన్ని నిలబెట్టేది చదువు కూలదోసేది కాదని, మరమ్మతుల ఆవశ్యకత ఎక్కడుందో ఈ పరిణామాలు విశదీకరిస్తున్నాయని, నేడు చేయాల్సింది ధైర్యాన్ని పెంపొందించే వ్యక్తిత్వ నిర్మాణం అని, ర్యాంకులు మార్కులే ముఖ్యమనే వేలం వెర్రి చదువుల బాధలో రాణించలేక ఆత్మ న్యూనతా భావంతో చావే శరణ్యం అన్న, దుర్దశకు పిల్లలు చేరడానికి తల్లిదండ్రుల పాత్రను కాదనలేమని, మార్కులు తగ్గినా, పరీక్ష తప్పినా ఇక బ్రతుకు వృధా అనుకునే, అంత నిస్పృహలో రేపటి తరం కూరుకుపోవడానికి మూలాలు ఎక్కడున్నాయో ముదింపు చేయాలి, ఆలోచనలను, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే సామర్థ్యం నేటి చదువులలో నేతి బీర కాయ చందమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రపంచంలో జ్ఞానం తెలిసిన వాడు, భాష తెలిసిన వాడు, భావం తెలిసిన వాడు, మాట్లాడగలిగినవాడు మరియు ఆలోచించగలిగేవాడు, వివేకము తో కొత్త కొత్త ఆవిష్కరణను చేయగలిగి ప్రపంచాన్ని తన గుప్పెట్లో పెట్టుకునే సామర్థ్యం గల ఒకే ఒక్కడు "మనిషి", కానీ దురదృష్టవశాత్తు ప్రపంచంలో మనిషి ఒక్కడే ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి దిగజాడం సిగ్గుపడాల్సిన విషయమని తెలిపారు. ఏది ఏమైనా బతికి సాధించాలి అరుదైన జీవితాన్ని అర్థరహితం చేసుకోవద్దని , మార్కులు తాత్కాలికం జీవితం శాశ్వతం అని, పరీక్షలు తప్పితే మళ్లీ రాసుకొని పాస్ కావచ్చని ఒకసారి జీవితాన్ని కోల్పోతే మరలా పొందలేమని, ఆత్మహత్యలు చేసుకోవద్దని ప్రతి ఒక్కరిని కోరుతూన్నానని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, సైకాలజీస్టులసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ అశోక్ పరికిపండ్ల ప్రతి ఒక్క విద్యార్థిని కోరారు.

# కే ఎల్ ఆర్ 68 వ జన్మదిన సందర్భంగా ఘనంగా అల్పాహార పండ్ల పంపిణీ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి జనసముద్రం వార్తలు ఏప్రిల్ 23 జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతు కాలేశ అద్వర్యంలో జవహర్ నగర్ కార్పొరేషన్ బడుగు బలహీన వర్గాల, ఆశాజ్యోతి ప్రియతమ నాయకులు మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సామాజిక, స్పృహ కలిగిన , మహోన్నత వ్యక్తి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి 68 వ జన్మదినాన్ని పురస్కరించుకొని, జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కార్యదర్శి మరియు కాంగ్రెస్ ( ఐ) నాయకులు టి .కాలేష ఆధ్వర్యంలో అల్పాహార పండ్లు ఫలహార పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి 68 వ పుట్టినరోజున కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ది: 23-04-2024 మంగళవారం రోజున స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సుక్కమ బస్తిలో తన నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. మృదు స్వభావి, స్నేహశీలి, పీడిత వర్గాల ఆశాజ్యోతి కే ఎల్ ఆర్ 68 వ పుట్టినరోజు ను ఘనంగా నిర్వహించుకోవాలని టీ. కాలేష ,షర్మిల కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆయన ఆర్థికంగా, రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని కోరుకున్నారు. ఆయు ఆరోగ్యాలతో మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని పిల్లలు దేవుళ్ళు అంటారు. ఆ దేవుళ్ళ దీవెనలు అందించాలని వారు ఈ సందర్భంగా పిల్లల సమక్షంలో కేక్ కట్ చేస్తూ , పిల్లల రూపంలో దేవుళ్లను చూస్తూ ఆశీస్సులు కోరడం జరిగింది. ఈ పై కార్యక్రమంలో బస్తీ నివాస పిల్లలు మరియు కుటుంబ సభ్యులు షర్మిల , షేక్ ముర్తుజా హైదర్ , షేక్ అజ్మతుల్ హైదర్, నూర్ లైన్ ఫాతిమా, సూరజ్, సాధన, అస్మ తదితరులు పాల్గొన్నారు.





## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జనసముద్రం :- ప్రతినిధి కథనం. 24ఏప్రిల్. సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండల పరిధిలో దేవరంపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యాదయ్య నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు, యాదయ్య ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అయన వెంట మండల అధ్యక్షులు వెంకటేశం, మాజీ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్, మాజీ సర్పంచ్ మాణిక్ ప్రభుపాటిల్, సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నాగేష్ సృజన్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు ఉపసర్పంచ్లు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జనసముద్రం :- ప్రతినిధి కథనం. 24ఏప్రిల్. సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండల పరిధిలో దేవరంపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ శివశంకర్ యాదవ్, నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ పాటిల్, ఉపసర్పంచ్ ను శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. అయన వెంట మండల అధ్యక్షులు వెంకటేశం, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, కిషన్, మాజీ సర్పంచ్ మాణిక్ ప్రభుపాటిల్, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు నామినేషన్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 23ఏలూరు: ఇండియా కూటమి పక్షాలు సిపిఎం, కాంగ్రెస్, భారత్ బచావో, ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు ఏలూరు నియోజకవర్గ శాసనసభ స్థానానికి మంగళవారం పార్టీ ఆనందోత్సాహాలు, కోలాహలం మధ్య నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ముక్కంటికి అందజేశారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ర్యాలీని అక్కినేని వనజ పార్టీ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, ఏలూరు జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, కోనసీమ అంబేద్కర్ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య,సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి అరటికట్ల రవి,కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు, భారత్ బచావో నాయకులు గుబ్బల నాగేశ్వరరావు, ఇండియా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాల నేతలు మద్దతు ప్రకటించారు. నామినేషన్ అనంతరం బికెఎంయు గౌరవాధ్యక్షులు జల్లి విల్సన్ మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలపై పోరాడుతున్న బండి వెంకటేశ్వరరావుకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అక్కినేని వనజ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి స్థానికంగా పరిచయాలు గల బండి వెంకటేశ్వరరావును గెలిపించడం ద్వారా సమస్యలను పరిష్కరించకోగలుగుతామని తెలిపారు. ఏలూరు నగరాభివృద్ధి సిపిఐ అభ్యర్థి విజయంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ నియోజకవర్గంలో అనేక సంవత్సరాలుగా బూర్జువా పార్టీల తరఫున ఎమ్మెల్యేలుగా పని చేశారని వీరి హయాంలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావును కంకి కొడవలి గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్యకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో సిపిఐ తరఫున ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన వీరమాచనేని విమలాదేవి, అత్తులూరి సర్వేశ్వరరావు లాంటి ఉద్దండుల స్ఫూర్తితో ప్రజల పక్షాన నిలిచి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా



కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, బత్తుల వెంకటేశ్వరరావు, బాడిస రాము, మైసాక్షి వెంకటాచారి, కారందారయ్య, సన్నేపల్లి సాయి బాబా,కంచర్ల గురవయ్య, జమ్మి శ్రీనివాసరావు, జేవి రమణ రాజు, కొండేటి బేబి, రాష్ట్ర సమితి సభ్యులు నెక్కంటి సుబ్బారావు, కలిశెట్టి వెంకట్రావు,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని, ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు,సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మి ఇందిర, మావూరి విజయ, రైతుకు నీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎంఎస్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నుండి దండు బోయిన చంద్రశేఖర్, మూర్తి, సిపిఎం నగర కార్యదర్శి పి. కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సాహంగా ర్యాలీ..స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ఉదయం గం.10.30కి సిపిఐ నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. ర్యాలీని అక్కినేని వనజ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఎర్ర టోపీలు, గొడుగులు ధరించి, సిపిఐ జండాలు చేతబూని ఎండను సైతం లెక్కచేయకుండా వడివడిగా నడుస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఎర్ర చీరలు ధరించిన మహిళలు, వాలంటీర్లు ర్యాలీని క్రమశిక్షణతో సమన్వయం చేస్తూ కమ్యూనిస్టు పార్టీ సత్తా చాటారు. వాసవి సిల్క్స్, మెయిన్ బజార్, బిర్లాభవన్ సెంటర్, బంగారం షాపుల రోడ్డు, గడియార స్తంభం,కుండీ సెంటర్, మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు అధ్యంతం ఉత్సాహబరితంగా ర్యాలీ కొనసాగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారుల డబ్బులతో ర్యాలీ సాగింది.

# దెందులూరులో జోరుగా సాగుతున్న చింతమనేని ఎన్నికల ప్రచారం

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 23మంగళవారం ఉదయం దెందులూరు మండలంలో టిడిపి జనసేన బిజెపి నాయకులతో కలిసి చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారందెందులూరు మండలం పెరుగుగూడెం, చల్ల చింతలపూడి, ముప్పవరం, సీతంపేట గ్రామాల్లో చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారంపూల జల్లులు, మహిళల మంగళ హారతులతో గ్రామ గ్రామాన చింతమనేనికి ఘన స్వాగతాలు – గ్రామ ప్రజలను ఎంతో ఆత్మీయంగా పలకరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన చింతమనేని – దారి పొడవునా ప్రజా నాయకుడు చింతమనేని పై కొండంత అభిమానాన్ని చూపిన గ్రామ ప్రజలు"మీ అందరి ఆశీస్సులుతో 2సార్లు నన్ను ఎమ్మెల్యేగా చేశారు – ఈ సారి కూడా మీ అందరి ఆదరాభిమానాలు, ఆశీస్సులతో నన్ను గెలిపించాలని కోరుతున్నాను – నామినేషన్ ర్యాలీ లోనే రాబోయే విజయాన్ని చూపించిన దెందులూరు నియోజకవర్గ ప్రజలకు నా కృతజ్ఞతలు – బాబు సూపర్6 పథకాలు పై పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలి – టిడిపి జన సేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసిలకు 50 ఏళ్లకే ఫించన్ ఇప్పిస్తాం – అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటాం – దెందులూరు లో నిలిచిపోయిన అభివృద్ధిని తిరిగి కొనసాగిస్తాం – వచ్చే ఎన్నికల్లో మీ అందరూ ఓటు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరుతున్నాను ": అంటూ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన ప్రసంగంలో చింతమనేని ప్రభాకర్ తెలిపారుఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సెక్రటరీ



ఘంటసాల వెంకట లక్ష్మి, దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), జనసేన నాయకులు కోటారు ఆదిశేషు, మండల కార్యదర్శి సత్తిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ పరసా వెంకటరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు దశరథ్, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్లు,టిడిపి బిజెపి జనసేన సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్నికల పరిశీలకొలను పుష్పగుచ్ఛంతో గౌరవించిన ఎస్పీ మేరీ ప్రశాంతి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 23 ప్రిన్సిపల్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ ఆఫ్ రాజస్థాన్ స్టేట్ ఆఫీసర్ వారు ఏలూరు జిల్లా ఎన్నికల అబ్జర్వర్ గా నియమితులైన డాక్టర్ కృష్ణ కాంత్ పాతక్ ఐఏఎస్ గారు ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ గారు మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందించారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు ఎన్నికల అబ్జర్వర్ గారికి రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకు జిల్లాలో ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలను అనుసరించి జిల్లా వ్యాప్తంగా తీసుకున్న పటిష్టమైన చర్యలను గురించి మరియు అంతర రా, అంతర్ జిల్లాల మార్గాలలో ఏర్పాటు చేయబడిన చెక్ పోస్టు గురించి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ అనుసరించి ప్రతి గ్రామంలో సాయుధ దళాలతో, లోకల్ పోలీసు లతో ఫ్లాగ్ మార్చిన నిర్వహించి, ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించినటువంటి ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలాగా పోలీసు డిపార్ట్మెంట్ భరోసా కల్పించినట్లుగా ఎలక్షన్ అబ్జర్వర్ గారికి వివరించినారుఏలూరు జిల్లా వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల కొరకు తీసుకున్న చర్యలు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసిన ఎలక్షన్ అబ్జర్వర్ డాక్టర్ కృష్ణ కాంత్ పాతక్ ఐఏఎస్ గారు.



# జనం సునామీతో – దద్దరిల్లిన ఏలూరు

## ఏలూరు అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈరోజు నామినేషన్ దాఖలు చేసిన బడేటి రాధాకృష్ణయ్య (చంటి)

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 23ఏలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) నామినేషన్ కు భారీ ర్యాలీ..యాత్రలో అడుగడుగునా జనం నీరాజనాలు. .కూటమి అభ్యర్థికి అడుగడుగునా హా రతులు. .భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికిన బడేటి అభిమానులు మరియు ఏలూరు ప్రజానీకం. .నామినేషన్కు ముఖ్య అతిథులుగా హాజరైన ఏలూరు పార్లమెంటు కూటమి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, టిడిపి నాయకులు మరడాని రంగారావు,మధ్యాహ్నపు బలరాం,జనసేన నాయకులు నారా శేషు,మాజీ ఎమ్మెల్యే దివంగత బడేటి బుజ్జి అల్లుడు కొట్టు మనోజ్, బిజేపీ



నాయకులు అంబికా నాయకులు అంబికా కృష్ణ,మాలతీ రాణి..ఏలూరు నగర ప్రజలు బడేటి కుటుంబాన్ని తమ ఆత్మీయుడుగా భావించి ప్రేమను పంచుతూనే ఉన్నారు.. ఈరోజు హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బడేటి చంటి ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం నామినేషన్ దాఖలు చేయడానికి ఫైర్ స్టేషన్ సెంటర్ నుండి భారీ ర్యాలీ చేపట్టిన ఆయన యాత్రగా బయలుదేరారు.. ఈ యాత్రలో అడుగడుగునా ఏలూరు ప్రజానీకం బడేటి చంటి కీ నీరాజనాలు పలికారు.. మహిళలు గుమ్మడి కాయలతో దిష్టి తీస్తు, హారతులు పట్టి తిలకం దిద్దారు.. భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికారు.. ఉమ్మడి పార్టీల నాయకులు పెద్ద ఎత్తున చేరుకుని భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికారు.. కూటమికి మద్దతుగా ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఏలూరు నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరూ కూడా తమ యొక్క రెండు అమూల్యమైన ఓటును ఎంపీగా పుట్టా మహేష్ యాదవ్ గారిని, ఎమ్మెల్యే గా బడేటి చంటి గారిని సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు..ఈ





నామినేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏలూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు,జనసేన నాయకులు నారా శేషు, టిడిపి నాయకులు మధ్యాహ్నపు బలరాం,మరడాని రంగారావు, మాజీ ఎమ్మెల్యే దివంగత బడేటి బుజ్జి అల్లుడు కొట్టు మనోజ్, బిజేపీ నాయకులు అంబికా కృష్ణ,మాలతీ రాణి హాజరయ్యారు..ఈ కార్యక్రమానికి ఇంతా భారీ ఎత్తున వచ్చిన ప్రజానికానికి బడేటి చంటి అభినందనలు తెలియజేశారు.. ఏలూరు ప్రజలు చూపెడుతున్న ఆదరణ చాలా గొప్పదని, రానున్న రోజుల్లో ఎమ్మెల్యేగా గెలిచి రాబోయే కూటమి ప్రభుత్వంలో ఏలూరుని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ఏలూరు ప్రజల రుణం తీర్చుకుంటానని బడేటి చంటి హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో జనసేన, తెలుగుదేశం, బిజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, మెగా అభిమానులు, అశేష ప్రజానీకం పాల్గొన్నారు..



## రానున్న జగనన్న ప్రభుత్వం లో వాలంటరీ సేవలు గుర్తింపు. ఆళ్ల నాని వెల్లడి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ 23ఏలూరు, ఏప్రిల్ 23 ం 21 డివిజన్, 37,38 సచివాలయం లో పనిచేస్తున్న 11 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఎమ్. ఎల్. ఏ. క్యాంప్ కార్యాలయంలో మాజీ ఉపముఖ్య మంత్రి, %హా=%. పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని కలిశారు. ఎమ్. ఎల్. ఏ. ఆళ్ల నాని మాట్లాడుతూ సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థను, వారు ప్రజలకు అందించే సేవలు దేశ వ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయని, రానున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వాలంటీర్ వ్యవస్థ కీలకమని, స్వచ్ఛందంగా రాజీనామా చేసిన వాలంటీర్ల సాహసం, త్యాగాన్ని ఆళ్ల నాని అభినందించి, రానున్న జగనన్న ప్రభుత్వంలో వాలంటీర్ల సేవలను గుర్తించి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసారని ఆళ్ల నాని వారికీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ ఎన్. సుధీర్ బాబు, అనపనేని రవి, వరికూటి మహేష్, ప్రత్తిపాటి తంబీ, విటాలా చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## అభిమానులు ఆత్మీయులు జన సందోహం నడుమ నామినేషన్. వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీల్ కుమార్

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ 23ఏలూరు, ఏప్రిల్ 23 ం మంగళవారం ఏలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని, మద్దతు తెలియజేసిన మాజీ ఉపముఖ్యమంత్రి, ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు,ఏలూరు శాసనసభ్యులు ఆళ్లనాని.



## బ్రహ్మారెడ్డి నామినేషన్ ర్యాలీ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు



24-04-2024 అనగా బుధవారం మన ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నామినేషన్ వేస్తున్నారు. కావున 24-04-2024 ఉదయం 9:00 గంటలకు మాచర్ల టౌన్ లో శ్రీశైలం రోడ్డులో గల ఆంజనేయ స్వామి గుడి వద్దకు టీడీపీ, జనసేన, బీజేపీ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు వేలాదిగా తరలి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టిడిపితోనే యువతకు మెరుగైన అవకాశాలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 23, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల తెలుగుదేశం పార్టీతోనే యువతకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం మాచర్ల పట్టణంలోని మాచర్ల కుమార్, మాచర్ల నాగేంద్ర, దుర్గి ప్రవీణ్, కవితేజ ,వెంకటేష్ పలువురు యువకులు వైసీపీని వీడి టిడిపిలో చేరారు వీరందరికీ బ్రహ్మారెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. దేశంలో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని ఆయన అన్నారు. మెరుగైన విద్య ఉపాధి అవకాశాలు కోసం యువత టిడిపి తో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మండల కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాల ఏర్పాటు చేయడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుచేసి యువత కు అవకాశాలు కల్పిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో కరీం జాకీర్, షిరిడి పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత అద్భుతం

### పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్



జన సముద్రం న్యూస్,, తేదీ 23అల్లూరి సీతారామరాజు జిల్లాఇంచార్జ్, డి .ఎం. కె. స్వామీకొయ్యూరు మండలం లో2023- 24 విద్యా సంవత్సరంలో జరిగిన పదో తరగతి పరీక్షలలో,, గురుకుల పాఠశాలలో పరీక్షలకు 74 మంది హాజరయ్యారు. 74 మంది విద్యార్థులు కూడా ప్రధమ శ్రేణులుగా ఉత్తీర్ణులయ్యారు,,ఈ పాఠశాలలో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు, బి .చైతన్య సాయి 561,, మొదటి స్థానం.వి. కార్తీక్ 553,, రెండవ స్థానము. పి. చరణ్ 551 మూడో స్థానం. ఈ ముగ్గురు ఎక్కువ సాధించారు. పరీక్షలలో ఇలాంటి ఉత్తీర్ణ తపాఠశాల విద్యార్థులు సాధించడం ద్వారా గురుకుల పాఠశాల ప్రిన్సి పాల్మోహన్. ఆనందాన్ని వ్యక్తపరిచారు విద్యా బోధన చేసే ఉపాధ్యాయులను అభి నందించారు. విద్యార్థుల కష్టపడి చదివి ఇలా సాధించిన ఉత్తీర్ణతను బట్టి,, ప్రిన్సిపాల్ ఎంతో ఆనందాన్ని వ్యక్తపరుస్తూ,, విద్యార్థులకూ ఆశీస్సులు తెలియజేశారు.ఇది చెప్పుకోదగిన విజయ మే,,కొనియాడారు. పరీక్షకు హాజరైన ఏ విద్యార్థి తప్పిపోకుండా. అందరూ ఉత్తీర్ణై పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఉన్నత విద్యాభ్యాసాలు అభ్యసించి,, కుటుంబానికి విద్య చెప్పే గురువులకు రాబోయే రోజుల్లో ఇంకా మంచి పేరు తెచ్చుకావాలని ప్రోత్సాహపరిచారు ప్రధమ శ్రేణిలో పాస్ అయిన విద్యార్థులకు అందరికీసూచన సలహాలు ఇచ్చారు.



## గిరిజన నియోజవర్గాలలో ఎన్నికల వేడి

### అభ్యర్థుల నామినేషన్ల జోరు

జన సముద్రం న్యూస్ తేదీ 23అల్లూరి సీతారామరాజు జిల్లాడి ఎం కె స్వామీ జిల్లా ఇంఛార్జిగిరిజన ప్రాంతంలో హుషారుగా సాగుతున్న నామినేషన్ల జోరు,ఇటు పార్టీ అభ్యర్థులు, ఆటు స్వాతంత్ర అభ్యర్థులు, ముమ్మరముగా నామినేషన్ల జోరు కొనసాగుతుంది, ఎన్నడూ లేని విధంగా ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్ చేస్తున్నారు. ఎవరికి వారే గెలుపు మాదే అని ధీమా!! ప్రజల తీర్పు ఏ విధంగా ఉంటుందో అంచనాలు ఊహలకూ అందనీ విధముగా ఉన్నాయి . కూటమిలో బిజెపి,, తెలుగుదేశం,, జనసేన కలియకతో పోటీ,, వైసిపి పోటీ,, స్వాతంత్ర అభ్యర్థులు పోటీ,, ఎవరికి వారు ఎన్నికల బరిలో అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. గెలుపు ఎవరిదో,, ప్రజలు ఎవరికి విజయ అవకాశాలు ఇస్తారో,,గిరిజన ప్రాంతం నియోజకవర్గం, విజయ డంకం ఎవరు ఎగరవేరుస్తారోఎన్నికలు జరిగి,, ఫలితాలు విడుదల చేసే సమయం వరకు వేచి చూడవలసిందే!



## కుక్కునూరులో కూటమి జోరు

### చిర్రి బాలరాజు ప్రచారంలో జనహోరు

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధిఏలూరు జిల్లాపోలవరం నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు మంగళవారం నాడు కుక్కునూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. అర్వపల్లి, నెమలిపేట, దాచారం, బెస్తగూడెం, కివ్వాక తదితర గ్రామాల్లోని టీడీపీ ముఖ్యనాయకులను కలిసి మద్దతు కోరారు, ప్రజలను కలిసి వారి సాదకబాధలు విన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అందరికీ అన్ని రకాలుగా న్యాయం చేస్తానని మాటిచ్చారు. గడిచిన ఐదేళ్లలో ఒక్కహామీనీ నిలబెట్టుకోలేని తెల్లం బాలరాజు కుటుంబాన్ని ఓడించి తీరుతామని ప్రజలు అన్నారు.

## రాజీనామా పత్రాలను సమర్పిస్తున్న వాలంటేర్లు

### వాలంటీర్ల రాజీనామా



జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 23 పుల్లల చెరువుమండలం లోని గంగవరం సచివాలయ పరిధిలోని పన్నెండు మంది వాలంటేర్లు మంగళవారం రాజీనామా చేశారు.తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లుకు అందజేశారు .తాము స్వచ్చందంగా రాజీనామా చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జె.వెంకటరెడ్డి పాల్గొన్నారు.



## యర్రబాలెం లో టీడీపీ కరపత్రాలను

### పంచిన యంపీ లావు కృష్ణదేవరాయలు టీం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 23, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో యంపీ లావు కృష్ణదేవరాయలు కి చెందిన టీం అధికారంలోకి రాగానే యంపీ అమలు చేయబోయేవి మరియు టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అమలు చేయబోయే పథకాలను ప్రజలకు ఇంటింటికి తిరిగి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో యర్రబాలెం గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## షర్మిళమ్మ బస్ న్యాయ్ యాత్ర విజయవంతం చేయాలని

## ఇండియా కూటమి ఏలూరు పార్లమెంటు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 23 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిళ గారు రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ న్యాయ్ బస్ యాత్ర రాబోయే మరో రెండురోజుల్లో ఏలూరు పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాలలో నిర్వహించతలపెట్టిన బస్ యాత్రను విజయవంతం చేయాలని,ఇండియా కూటమి అధికారంలోకి వచ్చేలా దేశంలోని రాజకీయ పార్టీ నాయకులు సీపీఐ సీపీఎం ఆమాద్మీ బీఎస్పీ తృణమూల్ కాంగ్రెస్ డీఎంకే పార్టీలు పనిచేస్తున్నట్లుగా ఏలూరు పార్లమెంటు పరిధిలో కూడా అందరూ పార్టీ గెలుపుకోసం కష్టించి పనిచేసి ఇండియా కూటమిని గెలిపించి బీజేపీ మోడీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నిరంకుశత్వ ధోరణిని ప్రాలదోలాలని, పోలవరం నిర్మాణం, వైజాగ్ స్టీల్ ప్లాంట్, రాష్ట్రానికి రాజధాని, రాష్ట్రానికి ప్రత్యేక హొదా, ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటీకరణం అవ్వకుండా, పోలవరం నిర్వాసితుల సమస్యలు తీరాలన్న, మన హక్కులు మనం సాధించుకునేలా ఈ ఫలాలన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు సక్రమంగా పొందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి అభ్యర్థులనే గెలిపించుకోవాలని కూటమి నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈరోజు స్థానిక అగ్రహారం జాబిల్లి ఏసీ ఫంక్షన్ హాల్లో ఇండియా కూటమి నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏలూరు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి కావూరి లావణ్యలిసిపిఐ ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి శ్రీ బండి వేంకటేశ్వరరావు, ఏలూరు రాష్ట్ర సీపీఎం కార్యవర్గ సభ్యులు రవి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వనజ, ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు, ఏలూరు జిల్లా సీపీఐ కార్యదర్శి కృష్ణ చైతన్య, ఏఐకెస్ జిల్లా సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, సీపీఎం



రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఎన్వీడీ ప్రసాద్, సిపిఐ నగర కార్యదర్శి పి కిషోర్, నగర మహిళా సమితి కర్యదర్సి యామిని, సీపీఐ నగర కార్యదర్శి హేమ శంకర్, ఏలూరు సీపీఐ రైతు సంఘ ప్రధాన కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు,ఏలూరు నగర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు కొమ్మన సాంబశివరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి సతీష్ రాయల, పోలవరం సిపిఎం నాయకులు బాడిశ రామ, పెదపాడు సీపీఐ కౌలు రైతుల నాయకుడు గన్న వెంకటరావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దండుబోయిన చంద్రశేఖర్, కుక్కునూరు సీపీఐ మండల కార్యదర్శి వెంకటాచార్యులు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులూ, కమ్యునిస్టు పార్టీ ప్రధాన నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపిలోకి కొనసాగుతున్న వలసల పర్వం

### వెల్దుర్తి, దుర్గి , రెంటచింతల మండలాలకు చెందిన పలువురు వైసీపీ ని వీడి టీడీపీ లోకి చేరిక

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 23, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి, దుర్గి. గడచిన రెండు రోజులుగా తెలుగుదేశం పార్టీలోకి వైసిపి నుండి భారీగా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి.వెల్దుర్తి మండల పరిధిలోని పట్లవీడు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు సుమారు 20 కుటుంబాలు వారు టిడిపిలో చేరారు. వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు జమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తెలుగు యువత నాయకులు తోట వీరాంజనేయులు ఆధ్వర్యంలో బ్రహ్మారెడ్డి సమక్షంలో వీరు టిడిపి కండువా కప్పుకున్నారు. రెంటచింతల మండల పరిధిలోని జెట్టిపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సాంబిరెడ్డి తన అనుచరులతో కలిసి రెంటచింతల మండల పార్టీ అధ్యక్షులు అబ్బిరెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మారెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు . మండలంలో తెలుగుదేశం పార్టీ మెజారిటీ సాధించేందుకు కృషి చేస్తామన్నారు. దుర్గి మండల పరిధిలోని



కంచరగుంట గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిని ఆయన నివాసంలో కలిసి నియోజకవర్గం అభివృద్ధిపై చర్చించి టిడిపి కండువా కప్పుకున్నారు.

## వైసిపి కంచుకోటలు బద్దలు కొడుతున్న టిడిపి



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 23, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. మాచర్ల నియోజకవర్గం లోని వైసీపీకి కంచుకోటలా ఉన్న పలు గ్రామాలలో టిడిపి పాగా వేయనుంది. మాచర్ల మండల పరిధిలోని గన్నవరం గ్రామం గతంలో కాంగ్రెస్ తరువాత వైసిపికి కంచుకోట లాగా ఉంది. ప్రభుత్వ పనితీరుపై విసుకు చెందిన గన్నవరం చెందిన సుమారు 50 కుటుంబాల వారు వైసీపీని వీడి సోమవారం రాత్రి టిడిపిలో చేరారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం రాత్రి గన్నవరం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న జూలకంటికీ మహిళలు పెద్ద ఎత్తున హారతులు పట్టి స్వాగతం పలికారు గ్రామ ప్రజలు బ్రహ్మారెడ్డికి జేజేలు పలుకుతూ స్వాగతం పలికారు. గన్నవరం గ్రామంలో బ్రహ్మారెడ్డికి వచ్చిన ఆదరణ చూసి టిడిపి శ్రేణులు సైతం ఆశ్చర్యానికి లోనయ్యారు. మాచర్ల నియోజకవర్గం లో వైసీపీ పతనం ఖాయమైనట్లు రాజకీయ విశ్లేషకులు అంచనాకు వచ్చారు. ఈ సందర్భంగా గన్నవరం గ్రామస్తులను ఉద్దేశించి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి ఎన్ డి ఏ ప్రభుత్వం రాగానే నీటి కులాయిని ఏర్పాటు చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం పంచాయితీ నిధులను ఆర్థిక సంఘం నిధులను



పంచాయతీలకు ఉపయోగించకుండా పక్కదారి మళ్లించారని ఆరోపించారు. తమ ప్రభుత్వం రాగానే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సహకారం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలైన పంచాయితీ నిధులను సంబంధిత పంచాయతీ సర్పంచ్ చేతులను మీదుగానే అభివృద్ధి పనులు చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దొండేటి రామకృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి తాతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గాదె ప్రతాపరెడ్డి ,భక్తుల సాంబయ్య, వేముల కృష్ణ, ఓర్సు దుర్గారావు, అనంత శ్రీనివాసరావు, బత్తుల రఘురామిరెడ్డి, చిన్న సైదులు, అర్జున్ ,సాగర్ కుమార్, బడితే మహేష్ ,రావుల ఆంజనేయులు, ఆవుల రామయ్య, తెలుగుదేశం బిజెపి ,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తన ర్యాలీలో అశేషంగా పాల్గొన్న గుడివాడ నియోజకవర్గ ప్రజానీకానికి - కూటమి పార్టీల శ్రేణులకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను : టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.23.నామినేషన్ ర్యాలీ ఘన విజయం సాధించడంతో హార్షం వ్యక్తం చేసిన రాము.ఎంపీ వల్లభనేని బాలశౌరి, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, మాజీ కౌన్సిలర్ నేరసు చింతయలతో కలిసి రిటర్నరింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేసిన రామునామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడిన వెనిగండ్ల రాము.వెనిగండ్ల రాము పాయింట్స్గుడివాడ ప్రజల తరపున,ఎన్డీఏ బలపర్చిన టిడిపి అభ్యర్థిగా నామినేషన్ వేశాను.అశేషంగా తరలి వచ్చిన గుడివాడ ప్రజానీకానికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను.మా విజయం ఈరోజుతో తేటతెల్లం అయింది. గుడివాడ ప్రజల చైతన్యం ఎంటో ఈరోజు ప్రపంచానికి తెలిసింది. ఉన్మాది పాలనలో,దారుణ పరిస్థితుల్లో గుడివాడ ఉంది. రోడ్లు లేవు - డ్రెయిన్లు లేవు - ఉపాధి - ఉద్యోగాలు లేవు - కనీసం త్రాగునీరు కూడా లేక ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. గుడివాడ రోడ్లన్నీ పసుపుమయం అయ్యి-ప్రజలతో నిండి పోయాయి- ప్రజల ఆక్రోశాన్ని ఈరోజు బయటపెట్టారు. మూడు సార్లు అధికారంలో లెను మరో అవకాశం ఇవ్వాలని ప్రజలని అభ్యర్థించి గెలిచాడు. అధికారంలోకి వచ్చాక నమ్మి గెలిపించిన ప్రజలను నట్టేట ముంచాడు. అధికారం వచ్చింది -మంత్రి అయ్యాడు-ఎన్నో అవకాశాలు వచ్చిన-ప్రజల సమస్యలను కనీసం పట్టించుకోలేదు. ఐదేళ్లపాటు దోచుకోవడందాచుకోవడమే లక్ష్యంగా పనిచేశాడు. పౌర సరఫరాల మంత్రిగా ధాన్యం కొనుగోళ్లలో చేసిన అవినీతిని వెలికి తీసి,టిడిపి ప్రభుత్వంలో చర్యలు తీసుకుంటాం.



మంత్రి అయ్యిన తర్వాత తన అధికారాన్ని బూ కబ్జాలు,మైనీగ్ మాఫీయాలకే ప్రాధాన్యత ఇచ్చాడు. ప్రజల సమస్యలు అంటే కొడాలి నానికు చిన్న చూపు,క్యాసినో , జూధా క్రీడలు,గంజాయి అమ్మకాల్లో గుడివాడ ఎంతో అభివృద్ధి చెందింది. గుడివాడను అభివృద్ధి చేసుకోవడమే నా ఆశయం. గెలిస్తే వెళ్ళిపోతాను అంటున్నాడు.... వెళ్లిపోవడానికి గెలవడం ఎందుకు అని రాము ప్రశ్నించారు. గుట్కా నాని కల్లబొళ్ళు మాటలను ,విశ్వసించని ప్రజలు ఈరోజు నా నామినేషన్ లో వేలాదిగా పాల్గొన్నారు. నేడు వచ్చిన అశేష ప్రజానీకాన్ని చూసిన వారికి ఎవరికైనా,గుడివాడ ప్రజల మార్పును కోరుకుంటున్నారని స్పష్టమవుతుంది. దుర్మార్గుడు,నరకసుడు లాంటి వ్యక్తి పై ప్రజలు తిరుగు బాటు చేస్తున్నారు. ప్రజలతో కలిసి నడుస్తాను,కోల్పోయిన 20ఏళ్ల అభివృద్ధిని 5ఏళ్లలో చూపిస్తాను. నా గుడివాడను-5ఏళ్ల తర్వాత చూడండి-కొత్త గుడివాడను ప్రజలందరికి అందిస్తాను.ర్యాలీ విజయవంతం కావడంతో కుళుృతో ర్యాలిను అడ్డుకునేందుకు గడ్డం గ్యాంగ్ చేయని ప్రయత్నం లేదు.ఆఖరికి పోలీసులతో లాఠీ ఛార్జ్ చేయించిన ఒక్కరు కూడా వెనకడుగు వెయ్యలేదు. కొనకళ్ల నారాయణ రావు పాయింట్స్ పెద్ద ఎత్తున ప్రజలు నామినేషన్లో పాల్గొనడం సంతోషకరం గుడివాడలో రాముకు ఉన్న ప్రజాదరణ చూస్తుంటే రాము విజయం ఖాయంమని స్పష్టంగా అర్థమవుతుంది.జగన్ నిరంకుశ ,అవినీతి,అరాచక పాలనను అంతం చేయడానికి టిడిపి, జనసేన, బిజెపి కలిసి పోటీ చేస్తున్నాయి.ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తుంది,రాష్ట్రానికి ప్రజలకు మంచి రోజులు వస్తున్నాయి. ప్రతి ఒక్క ఆంధ్రుడు నడుం బిగించి పెద్ద యెత్తున పోలింగ్ లో పాల్గొని కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలి

## రోడ్లపై వరి ధాన్యం ఆరబెడితే కేసులు నమోదు చేస్తాం: జమ్మికుంట (టౌన్) సి.ఐ.

జనసముద్రం న్యూస్
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి: 23 ఏప్రిల్
కరీంనగర్ జిల్లాలోని ప్రముఖ వ్యాపార కేంద్రం జమ్మికుంట మున్సిపల్ పరిధి ఆవాస ప్రాంతం లో గల జగ్గయ్య పల్లి, పెద్దంపల్లి గ్రామ శివారు రోడ్లపై రైతులు పండించిన పంట వారి ధాన్యాన్ని ఎండబెట్టుటకు రోడ్ల పైన ఆరబెట్టుచున్నారు.
ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగజేస్తున్నారు. ఇలా చేయడం వలన ప్రజలు రాత్రి వేళలో రోడ్లపై సురక్షితంగా ప్రయాణించలేకపోతున్నారని కావున దయచేసి రైతులకు ముఖ్య గమనికగా భావించి తొందరగా వరిధాన్యాన్ని రోడ్లమీద కాకుండా వేరే దగ్గర ఆర బెట్టుకోవాలని జమ్మికుంట (టౌన్) సి.ఐ. వరంగంటి రవి రైతులను కోరడం జరిగింది. ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని



తగు విధంగా వ్యవహారించి సహకరించాలని, ఎవరికి ప్రాణ నష్టం జరిగిన రైతులే బాధ్యులవుతారు. రైతులు ఎవరు గాని కేసుల పాలు కావద్దని సూచించారు.

## ఈ ప్రాంత ప్రయోజనాల కోసం కొట్లాడే వినోద్ కుమార్ ను గెలిపించుకుందాం:ఎంపీపీ మేకల స్వప్న


ఎల్కతుర్తి, ఏప్రిల్ 23 ( జనసముద్రం న్యూస్
కరీంనగర్పార్లమెంటు ప్రయోజనాల కోసం పార్లమెంటులో పోరాడిసాధించగలిగేనాయకున్నిఎంపీగాగెలిపించుకుందా మని ఎల్కతుర్తి ఎంపీపీ మేకల స్వప్న అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీరాముల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బోయినపల్లి వినోద్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలనికోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మేకల స్వప్న వినోద్ కుమార్ కోడలు డాక్టర్ హర్షినితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్షిని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడిగా పార్లమెంటు సభ్యుడిగా తెలంగాణ రాష్ట్రానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా సేవలందించి కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.
ఎంపీపీ మేకల స్వప్న మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రయోజనాల కోసం పార్లమెంటులో మాట్లాడి, ప్రశ్నించి, కొట్లాడి కరీంనగర్ పార్లమెంటును అభివృద్ధి చేసేందుకు




చిత్తశుద్ధితో పనిచేయగలిగిన నేత వినోద్ కుమార్ అని అలాంటి నాయకునికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## మధిర ట్యాంక్ బండ వాకింగ్ ట్రాక్ పైకి వచ్చిన కంపచెట్లు పట్టించుకోని మున్సిపల్ అధికారులు చెత్త మున్సిపాలిటీ అంటూ ప్రజలు ఆగ్రహం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఏప్రిల్ 23:
మధిర పట్టణ ప్రజలకు ఆహ్లాదం కలిగించేందుకు మధిర చెరువు కట్టను ట్యాంకుబండగా తీర్చిదిద్దారు. రోజురోజుకి ట్యాంక్ బండకు ప్రజలు తాకిడి పెరిగింది. అదేవిధంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం అనేకమంది వాకింగ్ ట్రాక్ పై వాకింగ్ చేస్తున్నారు. కానీ ట్యాంక్ బండను మున్సిపల్ అధికారులు పరిశుభ్రంగా ఉంచటంతో ఘోరంగా వైఫల్యం చెందారు. ట్యాంక్ బండపై ఎక్కడకక్కడే చెత్త పేరుకుపోయింది. కంపచెట్లు వాకింగ్ ట్రాక్ పైకి రావటంతో ప్రజలు వాకింగ్ చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టి సారించి మధిర ట్యాంక్ బండ నిరంతరం ఆహ్లాదకరంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజల



కోరుతున్నారు.

## హనుమాన్ మాలదారుల బైక్ ర్యాలీ







జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ ఏప్రిల్ 23:
హనుమాన్ జయంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణం లో హనుమాన్ దేవాలయం నుండి పట్టణం లోని పుర విధుల గుండా మాల దారులు మరియు హిందూ బంధువులు అందరూ కలసి బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. హిందువులందరు ఐక్యత తో కలిసి ఉండాలని రాబోయే రోజుల్లో హిందూ ఐక్యతే ముఖ్యమని భావించి ప్రతీ ఒక్క హిందువు ఆలోచించాలని కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ భజన మండలి దసారపు కుమార్ మరియు సభ్యులు, బీజేపీ పట్టణ అద్యక్షులు గంగిశెట్టి రాజు, పట్టణ శాఖ నాయకులు, కార్యకర్తలు వివిధ గ్రామాల హిందూ బందువులు అందరూ కలిసి పాల్గోన్నారు.

## క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి - ప్రభుత్వ వైద్యాధికారిణి దుర్గా భవాని.

పినపాక, ఏప్రిల్ 23 ,జనసముద్రం న్యూస్.
క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని తెలియజేశారు .మంగళవారం పినపాక మండల పరిధిలోని అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పిల్లలకు, తల్లిదండ్రులకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం నయం కాకపోయినా, చెమటలు పట్టడం, బరువు పెరగకపోవడం, బరువు తగ్గడం, ఆలసట, నీరసం, వ్యాధి నిరోధక శక్తీ తక్కువగా ఉండటం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో సంప్రదించివైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మొదటిలోనే గుర్తించడం వల్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ఉషోదయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో25 సిల్వర్ జూబ్లీ మండల ఫస్ట్ ర్యాంక్ వేడుకలు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) తిమ్మాపురం, ఏప్రిల్23: ద్వారకా తిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో. ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్.జి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉషోదయ స్కూల్ 24సంవత్సరాలు పూర్తిచేసుకుని 25వసంవత్సరంలోఅడుగుపెట్టిన సందర్భం.స్కూల్ లాస్ట్ డే. ద్వారకాతిరుమల మండలంలో ఫస్ట్ ర్యాంకు సంపాదించిన సందర్భం ఉద్దేశించి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు తిమ్మాపురం గ్రామ ప్రజలకు శ్రేయోభిలాషులకు కరస్పాండెంట్ జి చంద్రశేఖర్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించడం.
సిల్వర్ జూబ్లీ సందర్భంగా విందును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తమ స్కూల్




నుంచిమండలంఫస్ట్వచ్చిన.ములకాలశైలజాకు. 581.మార్కులు. సందర్భంగా వారి తల్లిదండ్రులు. ములకాల నాగరాజుయాదవ్. సమక్షంలో. స్కూల్ యాజమాన్యం బహుమతులు అందజేయడం జరిగింది.కరస్పాండెంట్చంద్రశేఖర్ మాట్లాడుతూ. విద్యార్థులకు.చదువు చెప్పడంలో మా పాత్ర ఎంత ఉందో తల్లితండ్రులుగా మీరు మా పై ఉంచిన నమ్మకానికి మేము ఎప్పుడుమీ పిల్లల భవిష్యత్తు కొరకు వారికి మెరుగైన మార్కులు సంపాదించడం కొరకు అన్ని సదుపాయాలు అందిస్తూ చదివించడంజరుగుతుందనిప్రతివిద్యార్థినివిద్యార్థుల ను.మా కుటుంబ సభ్యులుగా భావించి విద్యను నేర్పించడం జరుగుతుందని తెలుపుతూ. ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 24 సంవత్సరాలు పూర్తిచేసుకుని. 25.సంవత్సరంలోఅడుగుపెడుతున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా స్కూలువిద్యార్థులు.తల్లిదండ్రులతోకలసిపాలుపంచు కోవడం జరిగిందని తెలిపారు.

## ఇంగ్లీష్ బాషా నైపుణ్యం లేకుండా ఉన్నతమైన ఉద్యోగం సాధించడం కష్టం

**-పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ నేర్చుకోవాల్సిందే.**
**-ఇంగ్లీష్ భాష దినోత్సవంలో ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓజా వెల్లడి.**

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట్ :ఏప్రిల్ 23:
ఇంగ్లీష్ బాషా నైపుణ్యం లేకుండా ఉన్నతమైన ఉద్యోగం సాధించడం కష్టమని,అందరూ ఇంగ్లీష్ నేర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా పిలుపునిచ్చారు.
మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఇంగ్లీష్ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని 'ఇంగ్లీష్ భాష -ప్రాధాన్యత' అనే అంశంపై ఆయన మాట్లాడారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ.... నేటి పోటీ ప్రపంచంలో మనుగడ సాధించాలంటే ఇంగ్లీష్ భాష అనేది ఎంతో ప్రాముఖ్యతను కలిగి వుందన్నారు.
ప్రతి రంగంలో ఇంగ్లీష్ తప్పనిసరిగా మారిందని పలు ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు.




ఇంగ్లీష్ భాషా నైపుణ్యం లేకుండా మంచి ఉన్నతమైన ఉద్యోగాలు సాధించలేమన్నారు. ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ భాషను నేర్చుకోవాలని, ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. అంతకుముందు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ రాజ్ కుమార్ మాట్లాడుతూ... ఇంగ్లీష్ భాష గ్లోబల్ లాంగ్వేజ్ అని, ప్రతి ఒక్కరూ శ్రద్ధతో నేర్చుకోవాలన్నారు. విల్లియం షేక్స్పియర్స్ గొప్పతనాన్ని, ఆయన రచనలను విద్యార్థులకు




చదివి వినిపించారు. పలువురు విద్యార్థులు ఇంగ్లీష్ పై తమ అభిరుచిని,అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగయ్య, హిందీ విభాగధిపతి డాక్టర్ రాజా కుమార్, తెలుగు విభాగధిపతి డాక్టర్ శ్రీలత, జంతుశాస్త్ర విభాగధిపతి డాక్టర్ చంద్ర శేఖర్, ఇంగ్లీష్ లెక్చరర్స్ అపూర్వ, సౌమ్య లతో పాటు ఇతర అధ్యాపక బృందం ,విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగల కు పార్లమెంటు సీట్లు కేటాయించాలని మహాకూటమి ఆధ్వర్యంలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసిన నాయకులు..



దామరచర్ల మండలం.ఏప్రిల్ 23.
(జనసముద్రం న్యూస్):
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాదిగలు ఉపకులాల విద్యార్థులు ఎంతోమంది అమరులు అయ్యారని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలను అంటరాని వారిగా చూశారని ప్రస్తుత ప్రభుత్వమైన మాదిగ ఉప కులాలకు ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ మాదిగ మహా కూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్,టిఎమ్ ఆర్ పిఎస్,ఓయూ జేఏసీ



నాయకులు పోలేపల్లి ఉదయ్ కుమార్ అన్నారు, మాదిగ ఉపకులాలకు పార్లమెంటు ఎమ్మెల్సీలు సీట్లలోతగిన విధంగా కేటాయించాలని నామినేటెడ్ పోస్టులు 15 వరకు ఇవ్వాలని ఉద్దేశంతో ధర్మదీక్ష అనంతరం మహా కూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో సీఎం ఏనుముల రేవంత్ రెడ్డిని తన నివాసంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాదిగల డిమాండ్లు అయిన ఎస్సీ వర్గీకరణతోపాటు పార్లమెంటు సీట్లు ఎమ్మెల్సీ నామినేటెడ్ పోస్టుల గురించి అధిష్టానంతో చర్చిస్తామని ప్రభుత్వంలో తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.
పోకల కిరణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి హామీ మేరకు లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగ మాదిగ ఉప కులాల కాంగ్రెస్ పార్టీకి గంప గుత్తాగా ఓట్లు వేశారని ఇప్పుడు కూడా మాదిగ ఉప కులాల ప్రజలు కాంగ్రెస్ పార్టీతోనే ఉంటారని
ఈ సందర్భంగా గుర్తు చేశారు. సీఎంను కలిసిన వారిలో మహాకూటమి నాయకులు ముఖ్య సలహాదారుడురాజలింగం,మాస్టర్జి,నరసింహ,లాయర్ మల్లన్న,రాజేందర్,గ్యార శీను,బి.యన్ రమేష్,పోలేపల్లిఉదయ్కుమార్,పోకలరవి,బొంగరాలమట్టయ్య,వాణి,స్వప్న,కృష్ణవేణి,మిక్కీ,తదితరులు ఉన్నారు.

## ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి :కలెక్టర్ ప్రియాంక అలా

**- డ్రైనేజీ కొలతలో ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించండి.**

పినపాక , ఏప్రిల్ 23 ,జనసముద్రం న్యూస్ .
వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఎన్నికైన అన్ని పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. మంగళవారం పినపాక మండలం పాండురంగాపురం ,జానంపేట పాఠశాలలను పర్యటనలో భాగంగా పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరైన పనులను మే నెల ఆఖరుకల్లా పూర్తి చేయాలని సూచించారు.
అనంతరం జానంపేట గ్రామపంచాయతీ సాయి



నగర్, సుందరయ్య నగర్ గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. 23 గ్రామ పంచాయతీల పరిధిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం బయ్యారం క్రాస్ రోడ్ లో డ్రైనేజీ కొలతకు మించి నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదులు



వస్తున్నాయని డ్రైనేజీ వరకు వెంటనే శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సూర్య నారాయణ, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, పిఆర్ఏఈ రేనాల్డ్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.


H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# "టెట్" పరీక్షకు 48,582 మంది ఇన్ సర్వీస్ టీచర్లు

జనసముద్రం న్యూస్
జమ్మికుంట (టౌన్)ప్రతినిధి: 23 ఏప్రిల్
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "టెట్" పరీక్షకు శనివారంతో గడువు ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇన్ సర్వీస్ టీచర్లు 48,582 మంది దరఖాస్తు చేశారు. ఉపాధ్యాయ పదోన్నతి పొందాలంటే టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అని జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్.సి.టి.ఈ) మార్గదర్శకాలను జారీ చేసిన విషయం తెలిసిందే.
దీంతో పదోన్నతికి అర్హులైన ఉపాధ్యాయులు టెట్ పరీక్షకు దరఖాస్తు చేశారు. వారిలో పేపర్–1 కు 9,756 మంది, పేపర్– 2 మ్యాథమెటిక్స్ కు 22,369 మంది, సోషల్ స్టడీస్ కు 16,457 మంది కలిపి మొత్తం 48,582 మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఉన్నారు.
రాష్ట్రంలో 1.05 లక్షల మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. వారిలో 4,000 మంది గెజిటెడ్ (జీ.హెచ్.యం) ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.



వారికి టెట్ అవసరం లేదు.
మిగిలిన లక్ష మందిలో సుమారు 30 వేల మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు అయ్యారు. ఇంకా 70 వేల మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణత కావాల్సి ఉన్నది. వారిలో ఇప్పటివరకు 48,582 మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు దరఖాస్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా టెట్ పరీక్షకు రెండు 2,86,386 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారిలో పేపర్–1 కు 99,958 మంది,



పేపర్– 2 కు 1,86,428 మంది ఉన్నారు. 2,37,804 మంది నిరుద్యోగ అభ్యర్థులు ఉన్నారు. వచ్చేనెల 20 నుండి జూన్ 3వ తేదీ వరకు ఆన్ లైన్ లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సి.బి.టి) విధానం లో "టెట్" నిర్వహించనున్నారు.
ఇతరవివరాలకోసంసంబంధితవెబ్సైట్
https://schooledu.telangana.gov.in
నుసంప్రదించాల్సి ఉంటుంది.

# బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి జై శంకర్

**- నరేంద్ర మోడీ హయాంలోనే భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది:కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్**
**- భువనగిరి కిల్లా పై బిజెపి జెండా ఎగరాల్సిన సమయం ఆసన్నమైంది:ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కోవ లక్ష్మణ్**
**- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలా హామీల అమల్లో విఫలమైంది:బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.23,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరిలో నిర్వహించిన భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ ర్యాలీకి కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే. లక్ష్మణ్,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు,బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన బిజెపి,ఎమ్మార్పీఎస్,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.ర్యాలీలో బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కు బిజెపి శ్రేణులు గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ ర్యాలీ భువనగిరి ఏరియా ఆసుపత్రి,జగదేవ్పూర్ చౌరస్తా, ప్రిన్స్ కార్నర్ మీదుగా పట్టణంలోని వినాయక చౌరస్తావద్దకుచేరుకుంది.
ర్యాలీలో కళాకారులు,నృత్యాలు,ఆటపాటలు,ఎడ్ల పండ్లతో ఆకర్షణీయంగా ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా వినాయక చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కార్నర్ సమావేశంలో కేంద్ర మంత్రి జై శంకర్ మాట్లాడుతూ ప్రధాని మోదీ హయాంలోనే భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోయిందని మోదీ వస్తే పరిశ్రమలు వస్తాయని మోదీ హయాంలోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.భారతదేశ



భవిష్యత్తుకు ఎన్నికలు ముడిపడి ఉన్నాయని చెప్పారు దేశంలో గత పది సంవత్సరాల క్రితం ఉన్న అభివృద్ధిని నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాతజరిగినఅభివృద్ధిని ప్రజలుగమనించాలన్నారు .దేశంలో హైవేలు,ఔటర్ రింగ్ రోడ్లు, ఎయిమ్స్ లాంటివి వచ్చాయన్నారు. భూదాన్ పోచంపల్లి చీరలకు జాతీయ గుర్తింపు వచ్చిందని ఇటీవల జరిగిన జీ 20 సదస్సులో అంతర్జాతీయ ప్రజాప్రతినిధులకు నరేంద్ర మోడీ పోచంపల్లి వస్త్రాలను అందించినట్లు గుర్తు చేశారు కమలం గుర్తుకు ఓటు వేస్తే మోడీకి ఓటు వేసినట్లేనని చెప్పారు భువనగిరిలో బూర నర్సయ్య గౌడ్ ని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని విమర్శించే స్థాయి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి లేదని ఆయన అన్నారు.
భువనగిరి కిల్లా మీద బిజెపి జెండా ఎగరాల్సిన సమయం వచ్చిందన్నారు.మచ్చలేని నాయకుడు ప్రపంచమే గర్వపడే నాయకుడు నరేంద్ర మోడీ అని అలాంటి మోడీని విమర్శించేంతస్థాయి రేవంత్ రెడ్డికి లేదని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఎగిరెగిరి పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సబ్కా సాత్ సబ్కా వికాస్ నినాదంతో నరేంద్ర మోడీ పాలన సాగిస్తున్నారని చెప్పారు కాంగ్రెస్ పార్టీ మజ్లీస్ కు కొమ్ముకాస్తున్నారని



విమర్శించారు.మాదిగలకు వర్గీకరణ తోటే న్యాయం జరుగుతుందని లక్ష్మణ్ చెప్పారు.
భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ అంటేనే అభివృద్ధి అని త్రీడీ పేరుతో మోడీ దూసుకుపోతున్నారని త్రీడీ అంటే ధర్మం,అభివృద్ధి అని చెప్పారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంకట్ రెడ్డిలు అమాయకులని వారు సీఎం రేవంత్ రెడ్డి వ్యూహంలో చెక్కుకున్నారన్నారు.
కాంగ్రెస్కు ధనబలం ఉందని తమకు మాత్రం మోడీ బలంగా కార్యకర్తలు ప్రజలు బలంగా ఉన్నారని కాంగ్రెస్లో ప్రస్తుత ముఖ్యమంత్రి ఒక హెూంమినిస్టర్అనుకొనివాళ్లకువాళ్లేఅనుకుంటున్నారని చెప్పారు.
ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మడం లేదని అన్నారు.2009లో బోనగిరి ఎంపీగా పనిచేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భువనగిరికి ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు.కేవలం తన సొంత ఆస్తులను పెంచుకునేందుకే ప్రయత్నించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.తన సొంత ఆస్తులు అమ్మి ప్రజలకుసేవచేశానని చెప్పారు.
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హామీల అమల్లో విఫలమవుతుందన్నారు.అనంతరం ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్లో బూర నర్సయ్య గౌడ్ తన రెండో నామినేషన్సెట్ రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

# 'పద్మ విభూషణ్' అందుకున్న వెంకయ్య నాయుడు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23:
ఢిల్లీ వేదికగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా పద్మవిభూషణ్ అవార్డు అందుకున్నారు.. భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. 75 ఏళ్ల వెంకయ్యనాయుడు తన 46 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎమ్మెల్యేగా, బీజేపీ రాష్ట్ర, జాతీయ అధ్యక్షుడిగా, కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతిగా విభిన్నహెూదాల్లో పనిచేశారు.
దేశంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డులను అందించారు. ఈ ఏడాది ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది కేంద్రం.
ఢిల్లీ వేదికగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా పద్మవిభూషణ్ అవార్డు అందుకున్నారు..



భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు.

75 ఏళ్ల వెంకయ్యనాయుడు తన 46 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎమ్మెల్యేగా, బీజేపీ రాష్ట్ర, జాతీయఅధ్యక్షుడిగా,కేంద్రమంత్రిగా,ఉపరాష్ట్రపతిగా విభిన్నహెూదాల్లో పనిచేశారు.
2017 నుంచి 2022 మధ్యకాలంలో భారత 13వ ఉపరాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు నిర్వహించిన వెంకయ్యనాయుడు.. వాజ్పేయి ప్రభుత్వంలో కేంద్రగ్రామీణాభివృద్ధిశాఖమంత్రిగానూపనిచేశారు.
2017 నుంచి 2022 మధ్యకాలంలో భారత 13వ ఉపరాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు నిర్వహించిన వెంకయ్యనాయుడు.. వాజ్పేయి ప్రభుత్వంలో కేంద్రగ్రామీణాభివృద్ధిశాఖమంత్రిగానూపనిచేశారు.
2014 నుంచి 2017 వరకు మోదీ మంత్రివర్గంలో పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిగాకీలకబాధ్యతలునిర్వర్తించారు.
2002 నుంచి 2004 వరకూ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగానూసేవలందించారుమాజీఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు.

# ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పై సూచనలు.
## ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన జేసి శ్యాంప్రసాద్

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 23. పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.
మాచర్ల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శ్యాం ప్రసాద్ మంగళవారం ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు, గ్రామాలలో, పట్టణాలలో శాంతిభద్రతలపై పలువురు ఏఆర్వో , ఎంపీడీవో, డీటీలతో రివ్యూ నిర్వహించారు. ఆయా శాఖ అధికారులకు ఎన్నికల ప్రక్రియపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా అధికారులు అందరూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. లా అండ్ ఆర్డర్ కు విఘాతం కలగకుండా పోలీస్ శాఖ తో పాటు సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. రానున్న ఎన్నికలను అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షలో ఏఆర్ఓ, ఎంపీడీవోలు, డిటిలు సిబ్బంది ఉన్నారు.

# పంచముఖ నాగేంద్ర స్వామి 18 వ వార్షికోత్సవ వేడుకలు

తొర్రూర్ డివిజన్ జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 23:
మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం, పక్కన శ్రీ పంచముఖ నాగేంద్ర స్వామి వారి ఆలయంలో 18వ వార్షికోత్సవంలో భాగంగా స్వామివారి విగ్రహానికి ఉదయం పంచామృత అభిషేకము, అష్టోత్తర విశేష కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, సదానంతరం అశ్వత్థ నారాయణ కళ్యాణ మహెూత్సవం రంగ రంగ వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోపారపు నాగేశ్వరరావు, చకిలాల నాగరాజు, కల్లూరి నాగేంద్ర చారి, ధారా నాగేశ్వర, ప్రసాద్ ,వనమాల నాగేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు ఓలేటి



గీతాచార్యులు,ఓలేటియాదగిరి చార్యులు, వెంకటాచార్యులు, ముడుంబా రఘు ,వేణు, రామగిరి, విక్రమ్ శర్మ, తదితర భక్తులు పాల్గొని స్వామివారి యొక్క తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది

# రెడ్డి యూత్ వింగ్ ఆధ్వర్యంలో అన్నదానం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజున స్వామి వారి రథోత్సవం సందర్భంగా స్థానిక గ్రామానికి చెందిన రెడ్డి యూత్ వింగ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమం విజయవంతం చేసిన భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలి

**-బసంత్ నగర్, గొలీవాడ లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

జనసముద్రం : ఏప్రిల్ 23 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)
భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, అంతర్గాం మండలంలోని గోలివాడ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నిర్దేశిత తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.
అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు



తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకే ఉంటుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని,నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం నేతలతో మర్యాదపూర్వకంగా భేటీ అయినా ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికలలో తనకు పూర్తిగా ఆర్యవైశ్య సంఘం మద్దతు తెలపాలంటూ మర్యాదపూర్వకంగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణతో భేటీ అయ్యారు.
ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ,యదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,వాసవి ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు ఆగీర్ వెంటేశం,నోముల



నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం,ఎంపీ అభ్యర్థి చామల



యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్.23,భువనగిరి ప్రతినిధి:
భువనగిరి పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ర్యాలీలో పాల్గోన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల



కిరణ్ కుమార్ రెడ్డి,కుంభం కీర్తిరెడ్డి,భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు.అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల,నాయకులు పక్కీర్ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మారెడ్డి నామినేషన్ ర్యాలీ కి స్వాగతం సుస్వాగతం: ఎమ్మార్పీఎస్,మాచర్ల నియోజకవర్గం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 23,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.
24.4.2024 వ తేదీన అనగా బుధవారం జరిగే మాచర్ల నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి నామినేషన్ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఘన స్వాగతం పలుకుతుంది. స్వాగతం పలికిన వారిలో మాచర్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు మాచర్ల రూబెన్ మాదిగ, మాచర్ల దానియేలు మాదిగ, జిరుగుమళ్ళ రాజారావు మాదిగ, గాడిపర్తి




శ్రీనివాసరావు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు జొన్నలగడ్డ లింగయ్య మాదిగ, ఊరే మార్కు మాదిగ, గుద్దుల ముత్తయ్య మాదిగ , పెనపాటి రమేష్ మాదిగ, చెరుకూరి కృప , బొల్లెద్దుల శివ మాదిగ, కె.రమేష్ మాదిగ, పెనపాటి ఏసోబు మాదిగ, అదేంటి వెంకయ్య మాదిగ ఉన్నారు.